


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 15 అక్టోబర్ 2025

పేజీలు 12




# యథేచ్ఛగా రహదారుల దురాక్రమణ!

- డ్రైనేజీలు ఆక్రమించి నిర్మాణాలు
- వైసిపి నాయకుల కనుసన్నల్లోనే సాగుతున్న వైనం
- అవినీతి మత్తులో యంత్రాంగం
- ముదిగుబ్బ లో వెలుగు చూస్తున్న అక్రమాల బాగోతం

ప్రభుత్వం మారినా... అధికారులంతా మనోళ్లే... మనల్ని ప్రశ్నించేది ఎవరు.... స్థలాలే కాదు రహదారులను కూడా వదలద్దు... డ్రైనేజీలైనా సరే మన స్థలంలోకి కలిపేసుకుని ఇంటిని నిర్మిస్తే పోలా అనుకున్నారు ఏమో కొందరు ప్రబుద్ధులు. అనుకున్నదే ఆలస్యం అన్నంత పని చేస్తూ ఏదేచ్ఛగా దురాక్రమణలకు పాల్పడుతున్నారు. వీటిని అరికట్టాల్సిన యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోయి రోడ్లను సైతం ఆక్రమించికొని రాకపోకలకు ఇబ్బందులు కలిగించే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంత జరుగుతున్న అటు అధికారులు కానీ ఇటు పాలకవర్గం గానీ పట్టించుకోకపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్

స్థానికంగా ఉండే కొందరి వైసిపి నాయకుల ప్రోత్సాహంతోనే రోడ్ల దురాక్రమణ పాల్పడుతున్నట్లు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రధానంగా సచివాలయ సిబ్బంది విక్రమార్కులతో కుమ్మకు కావడం వల్లనే రోడ్లను సైతం ఆక్రమణలకు గురయ్యే పరిస్థితి తలెత్తుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణల వెనుక భారీగా చేతులు మారినట్లు విశ్వసినీయ సమాచారం. ఈ దురాక్రమణ ముదిగుబ్బ మండల కేంద్రమైన ఎస్ఎల్వి వాటర్ ప్లాంట్ వీధిలో డ్రైనేజీ పై అక్రమ నిర్మాణాలు సాగుతున్న తీరును చూస్తుంటే నిజమేనన్నది స్పష్టంగా తెలుస్తోంది.

### అవినీతి మత్తులో యంత్రాంగం....

ఎక్కడైనా సాదాసీదా వ్యక్తులు తమ స్థలాల్లో నిర్మాణాలు సాగిస్తుంటే క్షణాల మీద అక్కడికి వెళ్లి కుంటి సాకులు చెబుతూ నిర్మాణాలు ఆపేసే పరిస్థితులు కూడా తరుచూ చూస్తుంటాం. నిజమైన వారి స్థలములో నిర్మాణాలు సాగిస్తున్న అమ్మయ్యాలు ఇవ్వనిదే తాపీ కూడా ముట్టనివ్వని అధికారులు సిబ్బంది ఏకంగా రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు సాగిస్తున్నా

మిగతా 3లో



# సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి..

### శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్, ఎస్పీ లు...

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో నెలకొన్న సమస్యలతో పాటు అభివృద్ధి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి తో పాటు అన్ని డివిజన్ల ఆర్డీవోలు, తహసిల్దార్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ దీపావళి సందర్భంగా టపాసుల సురక్షిత వినియోగం, ప్రజా విన్నతుల పరిష్కారం, రహదారి సమస్యలు, వేబ్యాండ్ ఎంట్రీల సవరణ, నిషేధిత ఆస్తుల అప్డేట్, ఈ క్రాప్ కచ్చితత్వం, రీ సర్వే వ్యత్యాసాలు, కోర్టు కేసులు, వాల్టా చట్టం అమలు, ఆర్ ఓ ఆర్ కేసులు, సీఎంఓ గ్రీవెన్సు మరియు మైనర్ ఇరిగేషన్ సెన్సస్ వంటి అంశాలపై వివరంగా చర్చించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సానుభూతితో విని వాటిని పరిష్కరించాలని తహసీల్దారులను ఆదేశించారు. కోర్టు ఆదేశాలను నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. వేబ్యాండ్ లోపాలను సరి చేయడం, నిషేధిత ఆస్తుల రిజిస్ట్రేషన్ నివారణ, రీసర్వేలో కచ్చితత్వం,

మిగతా 2లో



- బ్లాక్ మార్కెట్ కు తరలించేందుకు సిద్ధం చేశారా అంటూ అనుమానాలు
- ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఇలా నిరుపయోగంగా పడేశారు
- ఆత్మకూరులో నిరుపయోగంగా పీహెచ్సీ సామగ్రి..

# నిరుపయోగంగా విలువైన సామగ్రి..

అనంతపురం జిల్లాలోని ఆయా పీహెచ్సీలకు చేరాల్సిన సామగ్రి రాప్తాడు నియోజకవర్గం లోని ఆత్మకూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఇలా నిరుపయోగంగా పడి ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఆయా కేంద్రాలకు కాంట్రాక్టర్ తప్పనిసరిగా అందించాల్సిన నిబంధనలను గత ప్రభుత్వం అందించింది.

### గత ప్రభుత్వ హయాంలో పీహెచ్సీ కేంద్రాలకు చేరిన సామగ్రి..

### దీనిపై సర్వత్రా విమర్శలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోని ఆయా పీహెచ్సీలకు చేరాల్సిన సామాగ్రిని ఇలా రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నిరుపయోగంగా పడేశారు. దీనిని ఇక్కడి నుంచి బ్లాక్ మార్కెట్ కు తరలించేందుకు రంగం సిద్ధం చేశారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కేంద్రాలకు చేరిన సామాగ్రిని ఈ ప్రభుత్వ హయాంలో ఎందుకు చేర్చకుండా ఒకేచోట డంపు చేశారని పెద్ద ఎత్తున అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇందులో సదరు కాంట్రాక్టర్ ఉన్నతాధికారుల ప్రమేయంపై పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మిగతా 3లో

# ఫిర్యాదులు రాకపోతే మల్లికార్జున గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోరా?

- గ్యాస్ సిలిండర్ల సరఫరాలో పేదల నుంచి ఎంత డబ్బులైనా వసూలు చేసుకోవచ్చునా ?
- ఏజెన్సీలు జీతాలు ఇవ్వకపోవడంతోనే.. రూ.40లు అధనంగా తీసుకుంటున్నామంటున్న డెలివర్ బాయ్స్
- విచారణ పేరుతో సంబంధిత అధికారుల కాలయాపన



ప్రభుత్వ సబ్సిడి గ్యాస్ సిలిండర్లను నిర్ణీత ధరలకే ప్రజలకు అందించాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలను..గ్యాస్ ఏజెన్సీలు తుంగలో తొక్కి. పేదల నుంచి ఒక్కొక్క సిలిండర్‌పై రూ.30 నుంచి రూ.40లు వరకు అధిక డబ్బులు వసూలు చేస్తూ దోపిడికి పాల్పడుతున్నాయి. ఈ క్రమంలోనే హెచ్‌పీ గ్యాస్ సరఫరా డీలరు, మల్లికార్జున ఏజెన్సీకు చెందిన డెలీవరీ బాయ్స్ అనంతపురము రూరల్, అర్బన్ మండలం వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీలకు గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ప్రతి రోజూ ఒక్కొక్క సిలిండర్ రూ. 40లు చొప్పున అధికంగా వసూలు చేస్తున్నారు.

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్

02

## సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి..

▸▸ మొదటి పేజీ తరువాయి

వాటర్ హార్వెస్టింగ్ ప్రోత్సాహం, పత్రికలలో ప్రతికూల వార్తలపై తక్షణ స్పందన ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అధికారులకు ఇచ్చిన సూచనలను గడువులోపు అమలు చేసి తదుపరి రెవెన్యూ సమావేశంలో అనుసరణ నివేదికను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

## చింత చెట్ల ఫలసాయం వేలం వాయిదా

రాయదుర్గం రూరల్,మేజర్ న్యూస్: రాయదుర్గం మండల పరిధిలో ని మల్లాపురం గ్రామ పంచాయతీలో చింత చెట్ల ఫలసాయం అమ్ముకోవడానికి మంగళవారం నిర్వహించ తలపెట్టిన బహిరంగ వేలం వాయిదా వేసినట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్వేత తెలిపారు. గ్రామ సర్పంచ్ మరియు పెద్దల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం నిర్వహించదలచిన వేలంకు ఎవరూ రాకపోవడంతో ఈ వేలం పాటను అధికారుల ఆదేశాల మేరకు 23వ తేదీన తిరిగి నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. చింత చెట్ల ఫలసాయం పొందేందుకు ఆసక్తి కలిగిన వారు 23వ తేదీ నిర్వహించే వేలంలో పాల్గొనాలని ఆమె కోరారు

## పివి కేకే కళాశాలలో రక్త గ్రూపు నిర్ధారణ పరీక్ష శిబిరం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కమ్యూనిటీ యాక్షన్ ఫర్ రోహాబిలిటేషన్ అండ్ అంపోవెర్మెం ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పీవీకేకే కళాశాలలోని విద్యార్థులకు మంగళవారం రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. దాదాపు 450 మంది విద్యార్థులకు గ్రూప్ పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పివి కేకే సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించామని ట్రస్ట్ అధ్యక్షుడు రామచంద్ర తెలిపారు.

## డిగ్రీ సెకండ్ ఇయర్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థి

### మల్లికార్జున అదృశ్యం రెండో పట్టణ సిఐ లోతుగా విచారణ.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీ చిల్డ్రన్స్ పార్క్ వద్ద నివాసం ఉంటున్న మల్లికార్జున డిగ్రీ, సంవత్సరం డిగ్రీ ఆర్ట్స్ కళాశాలలో చదువుతున్నాడు గత కొన్ని రోజులుగా బెట్టింగ్ యాప్ లు లకు అలవాటు పడి, చిన్న చిన్న అప్పులు చేశాడు. సుమారుగా 80 వేల రూపాయలు అప్పులు చేసినట్టు సమాచారం నిన్నటి దినం నుంచి ఇంటికి రాకుండా ఉండడంపై మల్లికార్జున తల్లి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.రెండో పట్టణ సి ఐ, పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నారు.

## ఉచిత పశు గర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరం

### పాడి రైతులు సద్వినియోగం చేసుకోండి - డాక్టర్ వెంకటేష్



కుందుర్పి, మేజర్ న్యూస్ : ఉచిత పశువైద్య శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుగణ అభివృద్ధి సంఘం కార్యనిర్వాహక అధికారి డాక్టర్ వెంకటేష్ తెలిపారు. మండల పరిధిలోని నిజవల్లి గ్రామంలో మంగళవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ మరియు పశువర్ధకశాఖ, పశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఉచిత పశుగర్భకోస వ్యాధి చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు స్థానిక పశు వైద్యాధికారి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశుగణ అభివృద్ధి వైద్యాధికారి శ్రీకాంత్ సింగనమల వైద్య సంచాలకు పద్మనాభం పశువులకు ఉచిత గర్భకోశవ్యాధి చికిత్సలు అందించారు. అనంతరం పలువురు డాక్టర్లు మాట్లాడుతూ పశువులకు ఏడాదికి ఒక దూడ జన్మించాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పశువులు ఆరోగ్యంగా ఉండాలంటే వాటి అందించాల్సిన టీకాలపై రైతులకు సలహాలు అందించారు. ప్రస్తుతం పశువులకు వచ్చే పలు రకాల వ్యాధులపై పశువులకు అందించాల్సిన టీకాలపై పాడి రైతులకు క్షుణ్ణంగా తెలియజేశారు. పిడుదులు గోమార్లతో బాధపడుతున్న పశువులకు మందులు అందించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంఘం నుండి ఇరవైఐదువేల విలువైన మందులను ఉచితంగా అందించారు. ఈ శిబిరంలో 63 పశువులకు ఉచిత వైద్య చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ మాదవాలప్ప, వైద్యాధికారి శ్రీకాంత్, గ్రామప్రజలు, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు రాకపోతే మల్లికార్జున గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోరా?

▸▸ మొదటి పేజీ తరువాయి

అయితే సదరు ఏజెన్సీ బాయ్సను ఎందుకు అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అడిగితే..మాకు ఏజెన్సీ నిర్వాహకులు సక్రమంగా వేతనాలు ఇవ్వడం లేదని,ఆటో డీజల్, నిర్వహణ చార్జీలు వసూలు చేస్తున్నామని, ఈవిషయం ఏజెన్సీ వాళ్లకు తెలుసునని చెబుతున్నారు. గ్యాస్ సిలిండర్ పై రూ.40లు అధిక వసూలు పై సదరు మల్లికార్జున ఏజెన్సీ ప్రొపైటర్‌ను సూర్యదినపత్రిక రిపోర్టర్ ఫోన్లో అడిగితే ఆయన మాట్లాడుతూ అవును రూ. 40లు అధికంగా వసూలు చేస్తున్నామని... ఇది యూనివర్సల్ ప్రాబ్లమ్... నేనొక్కటే కాదు అన్ని గ్యాస్ ఏజెన్సీలు వసూలు చేస్తున్నాయని చెప్పారు. వసూలు చేస్తే ఇప్పుడేమి చెప్పండి అంటూ సమాధానమిచ్చారు. గ్యాస్ సిలిండర్ల సరఫరాలో మల్లికార్జున గ్యాస్ ఏజెన్సీ అధిక వసూలుపై గత మంగళవారం నేటిదినపత్రిక సూర్యలో వార్త ప్రచురితమైంది. దీనిపై డీఎస్‌వో, అనంతపురము రూరల్ తహశీల్దార్లు స్పందించి సీఎస్‌డిటి బాషాను విచారణ జరిపి రిపోర్టును ఇవ్వాలని ఆదేశించారు. అయితే గ్యాస్ ఏజెన్సీల అధిక వసూలుపై సీఎస్‌డిటి బాషాపై విచారణ పై వివరణ అడిగితే.. గ్యాస్ ఏజెన్సీపై ఎవరూ ఫిర్యాదు చేయలేదని..తాను అనంతపురము అర్బన్, రూరల్‌కు విధులు నిర్వహిస్తున్నాని.. టైం పడుతుందని. విచారిస్తామని చెప్పారు. అయితే సీఎస్‌డిటి మాటలు చూస్తే ఫిర్యాదులు రాకపోతే గ్యాస్ ఏజెన్సీలు ప్రజల నుంచి సిలిండర్ పై ఎంత డబ్బులు అధికంగా వసూలు చేసినా.. మాకేమి పట్టదన్న రీతిలో ఉన్నట్లు తెలుస్తుంది. అయితే డీఎస్‌వో, రూరల్ తహశీల్దార్లు విచారణకు ఆదేశించి వారం రోజులు గడిచింది. దీనిపై సంబంధిత సీఎస్‌డిటి భాషను విచారణ రిపోర్టు అందచేశారా అని అడిగేందుకు సూర్యదినపత్రిక రిపోర్టర్ ఫోన్లో అడిగితే ఆయన స్పందించలేదు. గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అధిక వసూలుపై సంబంధిత పౌరసరఫరాల శాఖల సీరియస్‌గా విచారణ జరిపి చర్యలు తీసుకుంటారా..కాలయాపన చేసి తూతూమంత్రంగా విచారణతో ముగిస్తారా వేచి చూడాలి.

## ఫ్యాకల్టీ అప్ స్కిల్లింగ్ ప్రోగ్రాం ప్రారంభించిన ఉపకులపతి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం లో మంగళ వారం అడ్వాంట్ గ్లోబల్ ఫౌండేషన్ క్యూ క్లెయిర్ ఓయన్స్, జేఎన్టీయూ అనంతపురం సంయుక్తంగా రెండు రోజులు ఫాకల్టీ అప్ స్కిలింగ్ ప్రోగ్రాము ప్రారంభించారు. ఇందులో భాగంగా మొదటి రోజు పలు క్వాంటం టెక్నాలజీ అంశాలు గురించి డాక్టర్ దివ్యాన్ష్ శ్రీనాలి, ప్రాజెక్టు ఇంజినీర్ సి- డి ఏ సి, ఆర్కా ముఖర్జీ టీం లీడర్ సి – డాట్ అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ఎస్. కృష్ణయ్య విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న క్వాంటం టెక్నాలజీస్ లో ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులకు పరిపూర్ణమైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధానమైన ఉద్దేశ్యమని తెలిపారు. రాబోవు కాలంలో క్వాంటం టెక్నాలజీస్ మరింత అభివృద్ధి చెందుతుందని అందుకు సరిపడు మేధా సంపత్తి గలవారిని తయారు చేయుటకు (అడ్వాంట్ గ్లోబల్ ఫౌండేషన్) తో కలిసి సెంటర్ ఫర్ ఫ్యూచర్ స్కిల్స్ స్థాపించబోతున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని అధ్యాపకులు అందరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు అందరు కూడా వినియోగించుకొని తమ విద్యార్థులకు సదరు నూతన సాంకేతికతను పరిచయం చేయవలసినదిగా పిలుపు నిచ్చారు. క్వాంటం కంప్యూటింగ్ అనేది కొత్తగా మొదలైన ఒక పరిశోధనాంశం అని, దీనిని విద్యార్థులంత సద్వినియోగం చేసుకొంటూ మంచి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డి ఏ పి ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ మాట్లాడుతూ.. క్వాంటం టెక్నాలజీస్ భవిష్యత్ లో ఎంతో అవసరం కావున జేఎన్టీయూ అనంతపురం లో మొట్ట మొదటి సారిగా సిలబస్ లో కుడా ఈ సబ్జెక్ట్ ను చేర్చడం జరిగినదని తెలిపారు. విద్యార్థులంత క్వాంటం టెక్నాలజీ పై అవగాహన పెంచుకొని భవిష్యత్ లో అవకాశాలను అందిపుచ్చుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పిలుపుమిచ్చారు.డైరెక్టర్ ఫ్యూచర్ స్కిల్ డెవలప్ మెంట్, ఇన్యుబేషన్ సెంటర్ ఆచార్య సి. శోభాబిందు మాట్లాడుతూ.. క్వాటం టెక్నాలజీ చాలా అద్భుతమైన ఫలితాలను ఇస్తుందని, సమీప భవిష్యత్ లో కంప్యూటింగ్ ప్రపంచం తీరు తెన్నులను మార్చే సత్తా ఉందని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల ల నుండి 300 మంది అధ్యాపకులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్లు గా ఆచార్య కే. మాధవి, ఆచార్య రాజ శేఖర్ వ్యవహరించారు. కార్యక్రమానికి ఆచార్య ఎ.పి. శివ కుమార్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, అడ్వాంట్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ భరత్ పూడి, కిషోర్ రాజ గోపాల్, కళాశాల హెచ్ఓడిలు, కళాశాల సీనియర్ ఆచార్యులు, భోధన, భోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నక్కలపల్లిలో షార్ట్ సర్క్యూట్ తో మొక్కజొన్న తోట దగ్ధం

### రైతుకు రూ.2లక్షల నష్టం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామా మహిళ రైతు హనుమక్కకు చెందిన మొక్కజొన్న తోటలో మం గళవారం షార్ట్ సర్క్యూట్ సంభవించి మొక్కజొన్న తోట దగ్ధమైంది. తోటలో విద్యుత్ ట్రాన్సఫార్మర్ తక్కువ ఎత్తులో ఏర్పాటు చేయడం వల్ల గాలులకు నిప్పురవ్వల పడి మంటలు చెలరేగి మూడు ఎకరాల మొక్కజొన్న పంటలో, రెండు ఎకరాల పంట మరియు డ్రిప్పు వైర్లు దగ్ధం కావడంతో దాదాపు రెండు లక్ష రూపాయలు నష్టం వాటిల్లిందని రైతు వాపోయారు. గ్రామ (వి ఏ ఏ) అనిల్ వెళ్లి పరిశీలించి అధికారులకు నివేదిక పంపారు.

## పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ జీఎస్టీ అందించిన ఎన్డీఏ ప్రభుత్వం

### సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్



కంబదూరు, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అందించి చేయూతనిచ్చి పేద మధ్య తరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి ర్యాలీతో మండల స్థాయి అధికారులు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం గురించి అలాగే జిఎస్టి తగ్గించారని అనే నినాదంతో ర్యాలీగా వెళ్లి ఆటోమొబైల్ షాపులను హోటాలను మొబైల్ షాపులను కిరాణా షాపులను సందర్శించి జిఎస్టి బిల్లు తగ్గించారని తెలియజేస్తూ, తగ్గించిన జిఎస్టి ధరలకే వస్తువులు విక్రయించాలని, మండల స్థాయి అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ యూఆర్ డి లీలావతి బాయ్, ఏవో తిప్పయ్య, టెక్నికల్ అసిస్టెంట్ ఫిరోజ్ భాష, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ లింగమయ్య, అటెండర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ కాలేజిలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం

### సిడిపిఓ పద్మావతి బాల్య వివాహాలను అరికట్టాలి

కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జూనియర్ కాలేజీలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించి జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అక్టోబర్ 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు అంతర్జాతీయ బాలిక దినోత్సవం జరపడం జరుగుతుంది. సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ ఆడపిల్లలకు సమాజంలో హక్కుల గురించి, బాల్య వివాహాలు చేసుకుంటే అనర్థాలు 'బేటి బచావో బేటి పడావో' గురించి సమాజంలో ఆడపిల్లలు ఏ విధంగా ఉండాలి. అనే అంశాల పైన మేడం క్షుణ్ణంగా తెలిపినారు. ఎస్సై లోకేష్ మాట్లాడుతూ సొసైటీలో ఆడపిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు బాగుంటుంది. చదువు మన భవిష్యత్తుకు నాంది అని తెలిపినారు. స్కూల్స్ కాలేజెస్ సంస్కారం రెస్పెక్ట్ ఇవన్నీ నేర్పుతాయి. కుటుంబ వ్యవస్థ బాగుండాలంటే ఆడవారి మీదనే ఆధారపడి ఉంటుంది. అని తెలియజేశారు. హెల్త్ సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ పర్సనల్ ఐజిన్ అనిమియా, హెచ్ బి, పర్సంటేజ్, టీనేజ్ మ్యారేజ్, న్యూట్రిషనల్ సప్లిమెంట్స్ గురించి తెలియజేశారు రీడ్స్ ఎన్జీవో శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవి, టీబీ, రేబిస్ గురించి వివరంగా తెలిపినారు. జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, మాట్లాడుతూ ఆడపిల్లలు బాగా చదువుకోవాలని అదే విధంగా క్రీడా రంగాలలోనూ ముందుండాలని కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ సావిత్రి, సూపర్వైజర్ పద్మజ, ఏం ఎల్ హెచ్ పి మంజుల, అంగన్వాడి కార్యకర్త సరోజ, ఆశ వర్కర్ కాలేజీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా విలువైన సామగ్రి..

▸▸ మొదటి పేజీ తరువాయి




గతంలోనూ అనంతపురం నగరంలోని డిఈ ఐసి కార్యాలయంలో శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాకు చేరాల్సిన మందులను నిరుపయోగంగా పడేసిన ఘటన వెలుగు చూసింది. ప్రస్తుతం ఇందులో కూడా ఏదైనా తిరకాసు ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా సదరు కాంట్రాక్టర్ ఆయా కేంద్రాలకు తప్పనిసరిగా అందించాల్సిన నిబంధనలను ప్రభుత్వం అందించింది. కానీ అధికారుల నిర్లక్ష్యం నేపథ్యంలో సదరు కాంట్రాక్టర్ పీహెచ్సీ పరిధిలోని ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఇలా గాలికి వదిలివేయడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రధానంగా సంబంధిత ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సదరు కాంట్రాక్టర్ తో ఉన్నతాధికారులు మూలాఖత్ కారణంగానే ఇలాంటి పరిస్థితి నెలకొందని తీవ్రమైన చర్చ కొనసాగుతోంది. ఆత్మకూరు పీహెచ్సీ గౌడన్నా తీర్చిదిద్ది ఇలా పడవేయడం పై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. వీటిలో భాగంగా ఆయా కేంద్రాలకు చేరుకోవాల్సిన సామాగ్రిని ఇలా ఎందుకు పెట్టారనే అనుమానాలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యమే దీనికి ప్రధాన కారణమా లేక సంబంధిత అధికారుల నిర్లక్ష్యం ప్రధాన కారణమా అంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. దీనిపై సమగ్ర విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

# డబుల్ రిజిస్ట్రేషన్‌లను అరికట్టాలి

### తెలుగునాడు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్



హిందూపురం, మేజర్ న్యూస్: హిందూపురం పట్టణంలో ఉన్న ఇందిరాపార్కు నందు మంగళ వారం రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలుగునా డు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజనేయరెడ్డి ఆధ్వర్యంలో అజెండాలోని అంశాలు సమస్యలు మరియు సౌకర్యముల గురించి చర్చించి అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారు. సభ్యుల అభిప్రాయాలను సమావేశంలో పరిగణ లోకి తీసుకొన్నారు. తెలుగునాడు రియల్ ఎస్టేట్ అసోషియేషన్ తొలి వార్షికో త్సవ సమావేశంలో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అవకతవకలు గురించి అసోషియేసన్ సభ్యులు పలు విషయాలు చర్చించారు.సబ్ రిజిస్ట్రర్లు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు చూడనిదే రిజిస్ట్రేషన్ చేయకూడదనీ దీని వలన డబుల్ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనీ తెలిపారు. పలు సమస్య లపై సబ్ రిజిస్టర్ భాగ్యశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. హిందూపురం తెలుగు నాడు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు సమావేశంనకు హాజరై దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థిరాస్తి వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ ఏఐ హబ్ ఏర్పాటుకు ఢిల్లీలో గూగుల్ చరిత్రాత్మక ఒప్పందం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఐటీ శాఖ మంత్రి లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వ సహకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మద్దతుతో విశాఖపట్నంలో నూతనంగా ఎ1 గిగావాట్ సామర్థ్యం గల ఏఐ హబ్‌ను ఏర్పాటు చేసేందుకు ఐదేళ్లలో విశాఖలో డాలర్15 బిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుని వచ్చిన




రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, అలాగే విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి గన్నవరం ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం పలికి వారికి శుభాకాంక్షలు తెలిపిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఏడుపదుల వయసులో యువకుడిగా రాణిస్తున్న సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఇది అమెరికా తర్వాత ప్రపంచంలో గూగుల్ నిర్మించబోయే అతి పెద్ద ఏఐ హబ్. వచ్చే 5 సంవత్సరాల్లో విశాఖ ఏఐ హబ్ నిర్మాణానికి డాలర్15 బిలియన్ అమెరికన్ డాలర్లు (రూ.1,33,000 కోట్లు) పెట్టుబడి పెట్టబోతున్నామని గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈవో థామస్ కురియన్ ప్రకటించారు. ఢిల్లీలోని తాజ్ మాన్ సింగ్ హొటల్ లో జరిగిన కార్యక్రమంలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ ప్రతినిధుల నడుమ చరిత్రాత్మక అవగాహన ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వనీ వైష్టవ్, గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈవో థామస్ కురియన్, బికాష్ కొలే (వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), కరణ్ బజ్వా (ప్రెసిడెంట్, ఏషియా పసిఫిక్ గూగుల్ క్లౌడ్) తదితరులు పాల్గొన్నారు. గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈవో థామస్ కురియన్ మాట్లాడుతూ గూగుల్ డివైస్ లను భారత్‌లో తయారు చేస్తున్నాం. ఇది గూగుల్ కు ఎంతో విశిష్టమైన రోజు. గూగుల్ తరపున భారత్ ప్రజలకు, మా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ ఒప్పందం 2047 వికసిత్ భారత్ లో మా భాగస్వామ్యంగా భావించాలని థామస్ కురియన్ పేర్కొన్నారు.

## 75 వీరాపురంలో పర్యటించిన జెడ్పీ సీఈవో శివ శంకర్



గుమ్మగట్ట ,మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండల కేంద్రంలో. 75 వీరాపురం గ్రామంలో జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్ అకాస్మిక. తనిఖీ నిర్వహించి మంగళవారం ఉదయమే స్థానిక ఎంపీడీవో జయరాములు, సర్పంచ్ నాగరాజు, పంచాయతీ అధికారులతో కలిసి గ్రామంలో కలియతిరిగారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్య లేకుండా చూడాలని, ఇంటింటి చెత్త సేకరించి చేయు విధానంపై నేరుగా ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. చెత్త నుండి ఎరువుగా మార్చాలని ఆదేశించారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం గుమ్మగట్ట మండల పరిషత్తు కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేసి పారిశుద్ధ్య వివరాలు సిబ్బంది పనితీరు పై ఆరా తీశారు . ప్రతిరోజు చేస్తున్న పనులు ఫోటోలతో సహా పంపించాలని విధులు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించలేదని జెడ్పిసివో శివశంకర్ అన్నారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లింగరాజు, ఎంపీపీ భవాని అధికారులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# గుండెపోటుతో బెస్త కృష్ణమూర్తి మృతి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రానికి చెందిన బెస్త కృష్ణమూర్తి (58) గుండెపోటుతో మృతి చెందారు. బంధువుల వివరాల మేరకు ఉన్నట్లుండి ఆయనకు ఛాతిలో నొప్పి రావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పిటికే ఆయన మృతి చెందినట్లు వైద్య సిబ్బంది తెలియజేశారు. మృతుడు టిడిపి పార్టీలో క్రీయాశీలకంగా పనిచేస్తుండే వారు.ఆయన శింగనమల చెరువులో చేపలు పడుతూ జీవనం చేసేవారు. దీంతో పాటు వెలుగు సంఘాలలో బుక్ కీపర్ గా, సీసీగా పని చేస్తుండేవారు.ఆయన ఆకస్మిక మృతికి పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు,వెలుగు సిబ్బంది, శింగనమల చెరువు మత్స్యకార కుటుంబ సభ్యులు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## లక్ష్యానికి తూట్లు పొడుస్తున్న సచివాలయ సిబ్బంది తీరు..



మడకశిర రూరల్ న్యూస్: ప్రజలకు నాణ్యమైన పాలన అందించడమే కాకుండా మరింత చేరువ చేయాలని ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చింది. ఎంతోమంది నిరుద్యోగులకు గ్రామంలో ఉద్యోగం కల్పించింది అయితే కొన్నిచోట్ల సిబ్బంది కొరత మరియు స్థానిక సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి.సత్య సాయి జిల్లా మడకశిర మండలం గంగలవాయి పాళ్యం.గ్రామంలో సచివాలయ ఉద్యోగుల తీరు అందరినీ విస్మయానికి గురిచేస్తుంది. ఉదయం 12:30 దాటిన ఒక్కరు కూడా విధులకు హాజరు కాకపోవడం.కార్యాలయానికి వచ్చిన వారిని పట్టించు కోకపోవడం.తో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవవడంతో సిబ్బంది ఇష్టారీతిన వారు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు నిరీక్షించి వెనుతిరిగి వెళ్లిపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉపకార వేతనాల కోసం మాజీ సైనికుల పిల్లల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురము మేజర్ న్యూస్ : వృత్తి, విద్యా కోర్సులో డిగ్రీ చదువుతున్న ఉమ్మడి జిల్లాలోని ఉన్న మాజీ సైనికులు, వీర జవాన్ల పిల్లల నుంచి 2025 -26 విద్యా సంవత్సరానికి గాను ప్రధానమంత్రి ఉపకార వేతనాల పథకం కోసం వృత్తి విద్య, డిగ్రీ కోర్సుల్లో (మొదటి సంవత్సరానికి) దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని, ఈ విషయాన్ని జిల్లాలోని మాజీ సైనికులు పిల్లల సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం 08554- 241146 కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

# యథేచ్ఛగా రహదారుల దురాక్రమణ

▸▸ మొదటి పేజీ తరువాయి

చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారంటే నమ్మాలా? ఇది కచ్చితంగా నమ్మలేని నిజం.. అయితే వీటి వెనుక భారీ మొత్తంలో చేతులు మారడం తో పాటు వారి వెనుక బలమైన నాయకుల ఆశీస్సులు ఉండడం కూడా రహదారుల సైతం ఆక్రమిస్తున్న పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఎస్ ఎల్ వి వాటర్ ప్లాంట్ వీధిలో డ్రైనేజీ పై కూడా ఇంటి నిర్మాణాలు సాగిస్తున్న పట్టించుకోలేదంటే అధికారు యంత్రాంగం ఏ స్థాయి మనీ మత్తులో తూగుతున్నారో అట్టే అర్థమయిపోతోంది.

**అధికారం కోల్పోయినా.. వైసీపీ కనుసన్నల్లోనే?...**

వైసిపి ప్రభుత్వం అధికారం కోల్పోయిన మండల కేంద్రంలో మాత్రం వారి హవా ఇంకా కొనసాగుతోందనడానికి డ్రైనేజీ సైతం ఆక్రమించి నిర్మాణాలు సాగించడమే నిదర్శనం. వైసిపి కనుసన్నంలోనే కొనసాగుతోందన్నారు విమర్శలు ఆ ప్రాంతాలు వ్యక్తుల ద్వారా వ్యక్తమవుతోంది. సచివాలయ ఉద్యోగులు కొందరి వైసిపి నాయకులు ఏకమై ముదిగుబ్బలో ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తూ తమ పని తాము హ్యాపీగా కొనసాగించుకుపోతున్నట్లు అధికార పార్టీ వర్గీయులు కొందరు పేర్కొనడం పలువురిని విస్మయానికి గురిచేస్తోంది. ఎవరు ఎలా చలాయించిన ఆక్రమణలవైపు వెళ్లకుండా సమాజాభివృద్ధికి పాటుపడితే సంతోషిస్తామని మండల వాసులు తమ మనోహతాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎవరికైనా అధికారి యంత్రాంగం మనీ మత్తు వీడి రోడ్లు డ్రైనేజీలు దురాక్రమనకు గురి కాకుండా చర్యలు తీసుకొని భావితరాలకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# ఎస్సీ కాలనీలో నీటి సమస్య తీర్చిన ఎన్డీఏ నాయకులు



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మామిడూరు గ్రామంలో గత మూడు సంవత్సరాలుగా ఎస్సీ కాలనీలోని నీటి సమస్య తీవ్రంగా ఉండేది. తమకు నెలకొన్న నీటి సమస్యను తీర్చాలంటూ కాలనీవాసులు, గ్రామస్తులు విషయాన్ని స్థానిక బిజెపి మండల కన్వీనర్ గుడిసె పాతన్న పాలబండ్ల ఆంజనేయులు దృష్టికి తీసుకెళ్లగా ఈ సమస్యని గ్రామ పంచాయతీ సెక్రెటరీకి అలాగే మండల ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లి నీటి సమస్యను తీర్చడం జరిగింది. గ్రామ వాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# సీపీఐ ఆధ్వర్యంలో సామూహిక రిలే దీక్షలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణ అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్షతకు నిరసనగా మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సామూహిక రిలే దీక్షలు చేపట్టారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవిందు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఈ దీక్షలో సమితి సభ్యులు కూర్చోవడం జరిగింది. ఈ దీక్షలకు మున్సిపల్ చైర్మన్ భవాని, మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగ, అడ్వకేట్ చెన్నకేశవ సంఘీభావం తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణం పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నారన్నారు. కసాపురం, బళ్లారి గేట్ల వద్ద రైల్వే లైన్ పై ఫ్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలన్నారు.దీక్షలో కూర్చున్న వారు బి మహేష్ గోపినాథ్ ఎస్ఎండి గౌసు, రామాంజనేయులు, దేవేంద్ర, దాసరి శ్రీనివాసులు, చిదాంబరం, ఓబులేసు, పుల్లయ్య కత్తి శీను నబి రసూల్, శంకరప్ప, మల్లయ్య, దౌలా, డైమండ్నూరు, నాగార్జున మధుబాబు నందకిషోర్, రఫీకో, రోహిత్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# ఇంటి దొంగలను పట్టుకునేరా..? 22 టన్నుల ఇనుము ఎవరి పాలు..

**చోరుల జేబుల్లోకి రూ. 15 లక్షలు...**

**పోలీస్ స్టేషన్ కి చేరిన పంచాయతీ...**

**ఐదు నెలలైనా తేలని ప్రభుత్వ గృహాల ఇనుము కహాని...**

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్

ప్రతి ఒక్కరికి గూడు కల్పించాలన్న రాజ్యాంగ మూల సిద్ధాంతం ఎన్నో పార్టీలకు రాజకీయ అధికారాన్ని తీసుకొచ్చి పెట్టిన విషయం విధితమే. నాడు ఎన్టీఆర్ గృహాలు కావచ్చు.. ఆ తర్వాత ఇందిరమ్మ ఇల్లు కావచ్చు.. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీలు కావచ్చు.. కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు చంద్రన్న గృహ నిర్మాణం కావచ్చు.. ఇలా పథకం పేరు మారినా.. ఈ పథకం ఆయా ప్రభుత్వాలకు తెచ్చిన మైలేజ్ మాత్రం పెరిగిందే కానీ ఏమాత్రం తగ్గలేదు.



చోరీ జరిగిన తర్వాత మిగిలిన ఐరన్





అంతటి ప్రతిష్టాత్మక గృహ నిర్మాణ విషయంలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న నిర్లక్ష్యం తీవ్ర ఆక్షేపనీయం. ప్రభుత్వ గృహ నిర్మాణాల కోసం అనంతపురం నగరానికి సమీపంలో ఉన్న కొడిమి లేఅవుట్ లో పేదల గృహ నిర్మాణం కోసం గృహ నిర్మాణ శాఖ, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 400 టన్నుల ఇనుమును ఆ లేఅవుట్ కు తరలించింది. అయితే.. గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం అడుగులు వేస్తున్న నేపథ్యంలో అధికారులకు దిమ్మతిరిగే సంఘటన ఎదురైంది. దాదాపు 22 టన్నుల ఇనుము చోరీకి గురైందని ప్రాథమిక విచారణలో అధికారులు తేల్చారు. అయితే అత్యంత విశ్వాసనీయ సమాచారం మేరకు అధికారుల అంచనా ప్రకారం మరింత పెద్ద సంఖ్యలో టన్నుల కొద్ది ఇనుము మాయమైనట్లు తెలుస్తోంది. ప్రాథమిక అంచనా ప్రకారం లెక్కగట్టిన 15 లక్షల రూపాయలు విలువ చేసే గృహ నిర్మాణ లబ్ధిదారుల సొమ్ము చోరుల జేబుల్లోకి చేరింది.

## పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయతీ.. 5 నెలలైనా తేలని రికవరీ

ఇనుము తరవలింపు ఇంటి దొంగల పనేనా అన్న అనుమానం కలిగిన గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అదే సందర్భంలో ఓ ముగ్గురు సిబ్బంది పేర్లు కూడా ఇందుకు బాధ్యులను చేస్తూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈ ఫిర్యాదును మేము తీసుకోమని అప్పట్లో రూరల్ పోలీసులు చెప్పడం చర్చనీయాంసమైంది. హౌసింగ్ అధికారులు పోలీస్ ఉన్నతాధికారులను సంప్రదించగా కేసు తీసుకోవాలని రెఫర్ చేసినట్లు హౌసింగ్ అధికారులు చెప్పారు. ఏదేమైనప్పటికీ జూన్ 13న ఇనుము దొంగతనం జరిగినప్పటికీ నేటికీ ఐదు నెలల పుణ్యకాలం పూర్తయినా.. ఇంతవరకు రికవరీ లేదు.

## ఇంటి దొంగలను పట్టుకునేరా.. సమాచారం బయటపడితే సంకెళ్లు ఎవరికి పడతాయో?

ఇంటి దొంగలను ఈశ్వరుడైన పట్టుకోలేరన్నది నానుడి. పెరిగిన సాంకేతికతను అందిపుచ్చుకుంటే అధికారులు.. పోలీసులు.. ఇంటిగుట్టు విప్పడం పెద్ద సమస్య కాదన్నది నిష్ఠూర సత్యం. చిత్తశుద్ధితో పనిచేయాలి కానీ ఆ ముగ్గురు పై వస్తున్న ఆరోపణలకు సమాధానాలు బయటపడితే సంకెళ్లు ఎవరికి పడతాయో వెయిట్ అండ్ సి.




# నన్నన్నా..!

## వీరమేతావి సెలవాట...

**సచ్ఛీలతను నిరూపించుకోకుండా తప్పించుకునే ప్రయత్నం..**

**ఏసీబీ వద్ద ఫుల్ డేటా.. అయినా తప్పించుకుంటున్న నేర్పరి..**

**కార్యాలయంలోనే జుగుప్సాకర పనులు.. ఏవగించుకుంటున్న తోటి సిబ్బంది**

అనంతపురం మేజర్ న్యూస్

ఖజానా కార్యాలయంలో వీర మేతావిగా ఖ్యాతికెక్కిన ఆ అధికారి తాజాగా సెలవాటకు తెర తీశాడు. కమిషన్ల కకృతితో పర్సంటేజీలకు వెంపర్లాడుతూ.. నెలకు లక్షల్లో అక్రమంగా గడిస్తున్న ఈ అధికారి బారిన పడ్డ ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. బిల్లు తయారు చేసేందుకు 10 శాతం.. దాన్ని పాస్ చేసేందుకు మరో 10 శాతం మొత్తం 20 శాతం డిమాండ్ తో ఎంతోమంది ఉద్యోగుల ఆర్థిక కష్టాన్ని దోచుకున్న ఈ అధికారి పత్రికలు ప్రచురిస్తున్న ఆధారపూరిత కథనాలకు సమాధానం చెప్పి తన సచీలతో నిరూపించుకోకుండా దీర్ఘకాలిక సెలవు పై తప్పించుకునే ప్రయత్నం చేయడం పట్ల ఎక్కడ తన అవినీతి బయటపడుతుందో అన్న బెరుకు కు అద్దం పడుతోందని తోటి ఉద్యోగులు అంటుండడం గమనార్హం.

### ఏసీబీ వద్ద ఫుల్ డేటా.. అయినా తప్పించుకుంటున్న నేర్పరి..

ఈ అధికారిపై ఇప్పటికే ఏసీబీ అధికారుల వద్ద ఫుల్ డేటా ఉన్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఈయన పై కదిరిలో పనిచేసే సమయంలో కూడా తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే పలు సందర్భాల్లో ఏసీబీ కి పలువురు రికార్డెడ్గా ఫిర్యాదులు చేశారు. అయినా ఏసీబీ నుండి తప్పించుకునే నేర్పరితనంతో కొందరు అధికారులను సైతం మేనేజ్ చేసినట్లు తెలిసింది. మరి కాకపోతే ఏసీబీ అధికారుల వద్ద ఫిర్యాదులు ఉన్నప్పటికీ కూడా ఖజానా కార్యాలయంలోని ఈ వీర మేతావిపై ఎందుకు చర్యలు ఉండడం లేదని ఆ కార్యాలయ వర్గాలు వేస్తున్న ప్రశ్నకు సమాధానం ఏసీబీ అధికారులే చెబుతారేమో..?

### కార్యాలయంలోనే జుగుప్సాకర పనులు..!!?

నన్నన్నా..! అసలు ఈ అధికారి వ్యవహార శైలి ఎప్పుడు వివాదాస్పదంగానే ఉంది. చాటుమాటుగా చేయాల్సిన పనులను కూడా కార్యాల యంలోనే కానిస్తుం డడంతో ఈ జుగుప్సాకర పనులేంటిని తోటి ఉద్యోగు లు కళ్ళు మూసుకునే పరిస్థితి. అలాంటి వ్యవహారాలతో పాటు కార్యాలయం లో భద్రంగా ఉండాల్సిన కొన్ని రికార్డులు బయటికి ఎందుకు తీసుకు వెళ్లాల్సి వచ్చిందో.. సమాధా నం చెబుతారా.. వాసు వాసు..

## రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ ఛేంజర్ గూగుల్

**ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ టెక్ రంగంలో జరిగిన విప్లవం ఎలా గేమ్ చేంజర్ అయిందో ... అలానే విశాఖపట్నంలో అడుగుపెడుతున్న "గూగుల్ " ఇప్పుడు ఏపీ రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధికి గేమ్ చేంజర్ గా మారనుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గూగుల్ క్లౌడ్ సంస్థ 2లక్షల మందికి ఉపాధి కల్పించడంతో పాటు రూ. 1.33 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడం చారిత్రాత్మకమన్నారు. విశాఖ పట్నంలో స్థాపించబోయే దేశంలోని తొలి ఏఐ హబ్ ద్వారా వ్యవసాయం, వైద్యం, విద్యారంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. అలాగే సముద్ర గర్భ కేబుల్ వ్యవస్థతో విశాఖ అంతర్జాతీయ కనెక్టివిటీ కేంద్రంగా మారనుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో జరుగుతున్న ఈ అభివృద్ధి అవకాశాన్ని వైసీపీ నేతలు అడ్డుకోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే విమర్శించారు.

## ఖాతాదారుల ఆత్మీయ సమావేశం

**ఖాతాదారుల సేవలే మా లక్ష్యం - ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం**




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్బిఐ బ్యాంక్ నందు ఖాతాదారులతో ఆత్మీయ సమావేశం బ్యాంక్ మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ ప్రతి నెల ఖాతాదారుల సమావేశం నిర్వహిస్తామని, ఈ సమావేశంలో ఖాతాదారులతో అనుబంధాలు, వారి సమస్యల పైన, వారి సలహాలను తీసుకుంటామని, బ్యాంక్ అభివృద్ధికి ఈ సమావేశం తోడ్పాటు అందిస్తుందని, 2014 నుండి 2025 వరకు 10000 మంది ఖాతాదారులు ఉన్నారని, కోట్లులలో లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. అలాగే సైబర్ నేరాలపై గురించి ఖాతాదారులకు వివరించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే 1930 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. ఎస్బిఐ బ్యాంక్ లో వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ (2 వేల రూపాయలు) తీసుకుంటే రోడ్డు ప్రమాదాల వల్ల, కరెంట్ షాక్, వరదల వల్ల, భూకంపం, పాము, తేలుకాటుకు వల్ల ప్రమాదం సంభవిస్తే నామినీకి 40లక్షల రూపాయలు నగదు పొందగలరన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్ నాగ సుబ్రహ్మణ్యం, ఎస్ డబ్ల్యూ ఓ సురేష్, అకౌంటెంట్ ఆదినారాయణ, క్యాషియర్ ఎర్రిస్వామి మెసెంజర్ మహేష్, ఖాతాదారులు పాల్గొన్నారు.

# ప్రో క్యాష్‌రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు

- అబద్దాలు మాట్లాడితే తాటతీస్తాం
- హౌసింగ్‌లో స్కామ్‌లు చేసిన ఘనత ప్రోక్యాష్‌రెడ్డిదే
- తండ్రి పేరును వాడుకొని రాజకీయాలు చేస్తున్న చరిత్ర నీది
- హంద్రీనీవాను పూర్తి చేసిన ఘనత సీఎం చంద్రబాబుది
- నీ భ్రమలు తగ్గించుకో ప్రోక్యాష్ రెడ్డి
- ఓటు వేయకపోతే చచ్చిపోతానని ఎన్నికల్లో బెదిరించలేదు
- మీ పభుత్వ హయాంలో కరోనా సమయంలో ప్రజలకు సేవచేస్తే కేసు నమోదు చేశారు
- బెయిల్‌పై ఉండి బతుకుతున్న వ్యక్తి మీ పార్టీ అధ్యక్షుడు జగన్
- ప్రజలకు హామీ ఇవ్వకపోయినా కదిరి x రాయచోటి రోడ్డును పూర్తి చేశాం
- ప్రొద్దుటూరులో తాలిబన్లు ఎవరెంటే చెబుతారు
- ప్రోక్యాష్‌రెడ్డిపై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఫైర్



**కదిరి, మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రభుత్వ హయాంలో హౌసింగ్ కార్పొరేషన్‌లో స్కామ్‌లు చేసి దోచుకొన్న ఘనత ప్రోక్యాష్‌రెడ్డిదని, అలాంటి వ్యక్తి తనను విమర్శించడం సిగ్గు చేటని, ప్రోక్యాష్‌రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడితే బాగుటుందని, అబద్దాలు మాట్లాడితే తాటతీస్తామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని ప్రో క్యాష్‌రెడ్డి అంటూ ఘాటుగా విమర్శించారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ. రాప్తాడు నియోజకవర్గంలో నీ కులమువారే నిన్ను పట్టించుకోలేదని, కేవలం ఒక్క ఆత్మకూరు మండలంలో అంతంత మాత్రమే పట్టించుకొంటున్నారని విమర్శించారు. తండ్రి పేరును వాడుకొంటూ రాజకీయాలు చేస్తున్న చరిత్ర మీదని ఎద్దేవా చేశారు. ప్రోక్యాష్‌రెడ్డికి ఐకి వాల్యూ తక్కువగా ఉందని, పేరూర్ డ్యాంకు హంద్రీనీవా నీరు తెచ్చాను అని చెప్పుకొంటున్నావని,స్వర్గీయ నందమూరి తారకరామారావు మానస పుత్రిక హంద్రీనీవా సుజలస్రవంతి అని, ఆ పథకాన్ని పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి అన్నారు. ఎవరో కనిన బిడ్డను ముద్దాడేతత్వం గల నాయకుడు ప్రోక్యాష్‌రెడ్డి అంటూ ఆరోపించారు. తన ట్రాక్ రికార్డు గురించి మాట్లాడారని, తాను ఐదు ఎన్నికలు ఎదుర్కొన్నానని, ఒక్కసారి ఇండింపెండెంట్‌గా పోటి చేసి ఓడిపోయానని, 2009లో ఎమ్మెల్యేగా గెలుపొందానని, ధర్మవరం నియోజకవర్గంలో తన కులస్తుల కోసం తానుఏమీ చేశానో మీలాగా చెప్పుకోనని తెలిపారు. రాష్ట్రంలోని 164 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని వారిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు అంతా అధికార పార్టీ వారేనని వారిని విమర్శించే అర్హత నీకు లేదన్నారు. మీ ప్రభుత్వ హయాంలో ఎన్‌డిబి నుంచి వచ్చిన నిధులతో రోడ్డును పూర్తి చేయలేదని, కానీ తాను ఎమ్మెల్యేగా అయిన మూడు నెలల్లోనే కదిరి× రాయచోటి రోడ్డు పనులు మొదలు పెట్టి పూర్తిచేయడం జరిగిందని, ప్రజలకు హామీ ఇవ్వకపోయినా రూ. 24కోట్లతో పూర్తి చేయడం జరిగిందన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో పీపీఐ కిట్లు, శానిటేజర్ ఒక్కో కిట్‌ను రూ. 2,300 పెట్టి కొనుగోలు సాయం చేశామని, ఇందుకు సాక్ష్యం పత్రికా విలేకరులే అన్నారు. మారువేషంలో అనంతపురంలోని సూపర్ స్పెషాలిటి ఆస్పత్రికి వెళ్లి ప్రజలకు అందుతున్న వైద్యసేవలు గురించి తెలుసుకొంటే నాపై మీ ప్రభుత్వం కేసు నమోదు చేసిందని, ఇప్పటికీ ఆ కేసు తనపై ఉందన్నారు. ప్రొద్దుటూరులో తాలిబన్లు ఎవరూ అనేది చెబుతారంటూ విమర్శించారు. ఓట్లు వేయకపోతే చచ్చిపోతానని ఎన్నికల్లో బెదిరించిన చరిత్ర మీదని విమర్శించారు. ఆయనకు బుద్ధిమాంద్యం వచ్చిందంటూ ఎద్దేవా చేశారు. అడ్డగోలు ఆరోపణలు చేయడం తగదని, జగన్మోహన్‌రెడ్డిపై దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ నాయకుడిపై లేని కేసులు ఉన్నాయని, బెయిల్‌పై ఉండి బతుకుతున్న వ్యక్తి మీ పార్టీ అధ్యక్షుడు అంటూ మండిపడ్డారు. టీడీపీ పార్టీ ఎమ్మెల్యేలను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని, అబద్దాలు వలవేస్తే తాటతీస్తామని, ఒళ్లు దగ్గర పెట్టుకొని వాస్తవాలు మాట్లాడాలని హితవు పలికారు. తాను గెలిచినా ఓడినా కూడా ప్రజల మధ్యనే ఉన్నానని, ఎన్నికల ముందే మీ పార్టీ నాయకులకు తెలిపానని ఎన్నికల్లో పోటీ చేస్తా గెలుస్తానని అది నా ట్రాక్ రికార్డు అని ఎమ్మెల్యే కందికుంట తెలిపారు. సమావేశంలో పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, వైస్ చైర్మన్ రాజశేఖరాచారి, కౌన్సిలర్ రంగారెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నేషనల్ అచీవర్స్-2025, ఎక్సలెంట్ ఎడ్యుకేషనిస్ట్ అవార్డులను అందుకున్న సిల్వర్ లైన్ పాఠశాల కరస్పాండెంట్



**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** కర్ణాటక బెంగళూరు నగరం లో రవీంద్ర కళా క్షేత్రంలో జరిగినటువంటి గ్లోబల్ ఎంటర్ ప్రైజస్ నేషనల్ అచీవర్ అవార్డ్స్ -2025 సంవత్సర అవార్డ్స్ లలో కొత్త చెరువుకు చెందిన సిల్వర్ లైన్ ఇంగ్లీష్ మీడియం ప్రైమ రీ పాఠశాల కరస్పాండెంట్ ఖాజి షాకీరా నేషనల్ అచీవర్స్-2025 అవార్డును యాక్టర్ డాని కనక రాజ్ చేతుల మీదుగా మంగళవారం అందుకున్నారు. మరియు వెల్ రెడ్ ఫౌండేషన్ వారు ఖాజి షాకీరా ప్రైమరీ విద్య పట్ల ఆమె చేస్తున్న కృషిని గుర్తించి ఎక్సలెంట్ ఎడ్యుకేషనిస్ట్ అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్ణాటక యాక్టర్లు డాని కనికరాజ్, బీవీ భార్గవ్ మైసూర్ రామానంద్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది కరెస్పాండెంట్ షాకీరాకు అభినందనలు తెలియజేశారు.

## బ్లాక్ ప్లాంటేషన్ పనులు పరిశీలన



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓరువాయి గ్రామ పంచాయతీ కుమ్మరవాండ్లపల్లి ఆంజనేయ స్వామి ఆలయ భూముల పరిధిలోగల బ్లాక్ మంగళవారం ప్లాంటేషన్ లో భాగంగా 110 మామిడి, టెంకాయ, అల్లనేరేడు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏ పి డి శకుంతల విచ్చేసిన ఆమె చేతులు మీదుగా మొక్కలు నాటి, పరిశీలించారు. జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా రైతన్నలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో మంజునాథ్, ఈసీ సుబ్బారెడ్డి, టీ రమేష్, టిడిపి సీనియర్ నాయకులు దేవేంద్ర గౌడ్, సతీష్ నాయుడు, నాగిరెడ్డి, పాల్గొన్నారు.

## గోవిందాపురంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు.



**మడకశిర, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని గోవిందపురం గ్రామంలో మంగళవారం ఆనిమల్ హస్బెండ్రీ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ శివకుమార్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామం లోని పశువులకు చోటు చేసుకునే సాధారణ వ్యాధుల నిర్ధారణ, వాటికీ చికిత్సలు నిర్వహించారు. అదనంగా పశువులకు వ్యాధుల నిరోధక టీకాలు వేసి క్రిమినా శాఖ కార్యకలాపాలను వారు నిర్వహించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్.వి. శివకుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, పశువుల వ్యాధుల పై గ్రామస్తులకు ఆయన అవగాహన కల్పించారు.. . ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్.వి. శివకుమార్ , వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. పురుషోత్తం రెడ్డి , వెటర్నరీ అసిస్టెంట్ శ్రీ పురుషోత్తం,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, కళాశాల సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.



## ఉమ్మడి భూములలో మొక్కలు నాటే కార్యక్రమం

**తలుపుల, మేజర్ న్యూస్:** సుస్థిర వ్యవసాయ కేంద్రం (సి ఎస్ ఏ సి ఎస్ ఎ) ఆధ్వర్యంలో రాయలసీమ ఇనిషియేటివ్ ప్రాజెక్ట్ (ఆర్డబ్ల్యూఐ ) ద్వారా మండలం కుర్లి గ్రామ పంచాయతీ నందు గల నల్లగుట్ట ఉమ్మడి భూములలో 1000 మొక్కలు (రావి, నేరేడు, కానుగ, చింత, తవిసె మొదలు) మంగళవారం మొక్కలు నాటటం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ సిఎస్ఎ చేస్తున్న ఉమ్మడి భూముల అభివృద్ధి కార్యక్రమం ఒక పండుగ వాతావరణాన్ని కలగజే సిందన్నారు. పర్యావరణ సమతుల్యత కలిగి జీవవైవిధ్యం దెబ్బతినకుండా అడవులను రక్షించు కోవలసిన బాధ్యత అందరిపై ఉందని, గ్రామస్తులు భాగస్వామ్యంతో అడవికి నిప్పు పెట్టకుండా జాగ్రత్త తీసుకోవాలని, తెలపడం జరిగింది. సిఎస్ఎ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఉమా మహేశ్వర్ రాయల సీమ వాటర్ ఇనిషియేటివ్ ప్రాజెక్ట్ ఉద్దేశమని, 3000 కేరళ హెక్టార్లలో ఉమ్మడి వనరులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. స్టేట్ కోఆర్డినేటర్ ఆదినారాయణ గారు సి ఎస్ ఎ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు వివరిస్తూ గతంలో కూడా సీడ్ బాల్స్ కార్యక్రమం చేపట్టిం దని, రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు పెద్దఎత్తున చేయడం జరుగుతుందన్నారు. అలాగే మొక్కల సంరక్షణ బాధ్యత గ్రామ కమిటీ, నీటి యాజమాన్య కమిటీ తీసుకుంటుందని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ప్రదీప్ కుమార్, బీట్ ఆఫీసర్ నరసింహామూర్తి , తలుపుల ఎఫ్ బి ఓ బి ఓ డి వెంకటేశ్వర్లు, రాజారెడ్డి, సి ఎస్ ఏ సంస్థ నుండి ఆదినారాయణ (ఏపీ స్టేట్ కోఆర్డినేటర్), డా. ఉమా మహేశ్వర్రావు (ప్రాజెక్ట్ మేనేజర్ ) ప్రోగ్రాం ఆఫీసర్స్ రవి తేజ, రమణ, జనార్ధన, ఎన్ ఎఫ్ కోఆర్డినేటర్స్ శ్యామల, గిరిధర్ మరియు ప్రత్యూష, భాస్కర్ సి ఆర్ పి లు రమణ, లక్ష్మీదేవి, షాహిదా, ప్రవళిక, మల్లీశ్వరి, మెహతాజ్, పుష్ప, శారదా,గీత, గ్రామ పెద్దలు రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగాలు పూర్తి చేయండి -ఏఓ భారతి



**తనకల్లు మేజర్ న్యూస్:** రైతులు సాగు చేసిన పంట పొలాల్లో పంటకోత ప్రయోగాలు చేయడం ద్వారా పంట బీమా వర్తిస్తుందని మండల వ్యవసాయ అధికారి భారతి, గణాంకాధికారి భాస్కర్ తెలిపారు. మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం రైతు సేవా కేంద్రం సిబ్బంది కి పంటకోత ప్రయోగంలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. అనంతరం రెడ్డివారిపల్లి గ్రామ రైతు మస్తాన్ పొలంలో మంగళవారం పంటకోత ప్రయోగాన్ని ప్రత్యక్షంగా చూపిస్తూ రైతు సేవా కేంద్రం సిబ్బందికి మార్గదర్శనం చేశారు. ఈనెల 25 లోగా మండల వ్యాప్తంగా పంటకోత ప్రయోగాలు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కవిత, రైతు సేవా కేంద్ర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణ పనులు పరిశీలన

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని అల్లా పల్లి పంచాయతీ గ్రామాల్లో చేపట్టిన స్వచ్ఛ భారత్ ద్వారా మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణ పనులు మంగళవారం ఎంపీడీవో శివరాం ప్రసాద్ రెడ్డి పరిశీలించినట్లు స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ రమణ నాయక్ తెలిపారు. మండల వ్యాప్తంగా స్వచ్ఛ భారత్ ద్వారా రెండు చొప్పున 10 (స్త్రీ ,పురుష లకు విడివిడి గా) మరుగుదొడ్లు మంజూరు, కాగా అందులో భాగంగా అల్లా పల్లి పంచాయతీ పరిధిలోని కొక్కంటి వారి పల్లి మసీదు ఆవరణం తో పాటు దాది%జ%రెడ్డిపల్లి, గౌనిపల్లి అక్కదేవతల ఆలయం వద్ద చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణ పనుల నాణ్యత పరిశీలించి త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారని తెలిపారు.



## శ్రమదానం ద్వారా పంచాయతీని శుభ్రంగా ఉంచుకోవాలి..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రమదానం ద్వారా పంచాయతీ పరిధిలోని గ్రామాలను ప్రజలు శుభ్రంగా ఉంచుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని వెంకటగారి పల్లి గ్రామపంచాయతీని కలెక్టర్ సందర్శించారు. ఈనెల 13 నుంచి 20 వరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో శుభ్రత, పర్యావరణ సంరక్షణ, చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెంకటగారి పల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో ఆయా గ్రామాల ప్రజల భాగస్వామ్యంతో శుభ్రతను అలవాటు చేసుకోవడం ద్వారా గ్రామీణ ప్రాంతాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చునన్నారు. గ్రామంలోని వీధులలో ఏర్పాటుచేసిన చెత్త నిర్వహణ కేంద్రాలు, నీటి ట్యాంకులు, డ్రైనేజీ వ్యవస్థను కలెక్టర్ పరిశీలించారు. గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సమత తో పాటు మండల అధికారులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన

**- ఆర్బిఐ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలు పీఎం ఎస్బి వై, పి ఎం జె జె బి వై అనే పథకాలపై మండల పరిధిలోని పోతుల నాగేపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఆర్.పి.ఐ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఎం ఎస్ బి వై అనే పతకంలో వార్షిక ప్రీమియం కేవలం 20 రూపాయలకే రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుందని, ఈ పథకం 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయసు గల బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. మీ తర్వాత మీ కుటుంబ సభ్యులకు భీమా సొమ్ము లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా పి ఎం జె జె బి వై పథకంలో వార్షిక ప్రీమియం కేవలం 436 రూపాయలకే రెండు లక్షల రూపాయల జీవిత భీమా లభిస్తుందని, ఈ పథకం 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయసుగల బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. దుర్ఘటన సాయి వైకల్యం కూడా ఈ బీమాలో ఉంటాయని తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన (పి ఎం జె జె బి వై) 2 లక్షల రూపాయలు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పి ఎం ఎస్ బి వై) రెండు లక్షల రూపాయలు, రూపే కార్డు



యాక్టివేషన్ కు 450 రూపాయల చెల్లిస్తే రెండు లక్షల రూపాయలు మొత్తం వెలిసి ఆరు లక్షల రూపాయలు వచ్చే అవకాశం ఉందన్నారు. సగటున రోజుకు చెల్లించి ఆరు లక్షల రూపాయలు మీ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు. ఏపీలో పింఛన్ పొందాలంటే ఎంత పెట్టుబడి పెట్టాల్సి ఉందన్న వివరాలను కూడా నెలవారీగా చెల్లించాల్సిన మొత్తాన్ని వారు వివరించడం జరిగిందన్నారు. కావున యు బి ఐ ఖాతాదారుల సేవా కేంద్రం మీ సమీప బ్రాంచ్ నందు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ రాము, జిల్లా బీడ్ బ్యాంక్ మేనేజర్ రమణ, బ్రాంచ్ మేనేజర్ విష్ణు, గ్రామ సర్పంచ్ మౌనిక, గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**- లోనికోటలో సమస్యలపై క్షేత్రస్థాయిలో పర్యటన**

**-హరీష్ బాబు**



**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని లోనికోట ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు స్వయంగా స్పందించారు. బీజేపీ కార్యకర్తలు నందు మరియు మధు లా విన్నపం మేరకు, మంగళవారం హరీష్ బాబు లోనికోట వార్డుకు వెళ్లి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజలతో మాట్లాడుతూ, వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. కాల్వలను సకాలంలో శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు నిలిచిపోవడం, దుర్వాసన వ్యాప్తి వంటి సమస్యలను ప్రజలు వివరించారు. వెంటనే హరీష్ బాబు మున్సిపల్ అధికారులను టెలిఫోన్ ద్వారా సంప్రదించి, కాల్వల శుభ్రత పనులను తక్షణమే ప్రారంభించాలనీ, శానిటేషన్ విభాగం పర్యవేక్షణను నిత్యకృత్యంగా నిర్వహించాలనీ కోరారు. అలాగే వీధి దీపాలు పనిచేయకపోవడం పై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను గమనించి, విద్యుత్ విభాగం సిబ్బందికి దీపాల మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయాలనీ, రోడ్ల మరమ్మత్తు పనులపై వివరణాత్మక ప్రణాళిక రూపొందించాలనీ మున్సిపల్ అధికారులకు సూచించారు. పాడైన రోడ్లను తక్షణమే మరమ్మతు చేసి, అవసరమున్న చోట కొత్త రోడ్లు వేయడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని మున్సిపల్ ఇంజినీర్లకు సూచించారు. శానిటేషన్ సిబ్బంది సంఖ్యను పెంచి, చెత్త సేకరణను ప్రతి రోజూ పర్యవేక్షించాలని, ప్రజా ఆరోగ్యంపై ప్రభావం చూపే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,... ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ధర్మవరం పట్టణ అభివృద్ధికి ప్రతి చిన్న అంశాన్నీ గమనిస్తూ చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణం శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటుంది, అని పేర్కొన్నారు.

## పారిపోయిన విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



చెన్నై కొత్తపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని మేడాపురం గ్రామానికి చెందిన తరుణ్, వరుణ్ ఐదవ తరగతి చదువుతున్న 12 సంవత్సరాలు వయసుగల విద్యార్థులు ఇద్దరూ 11 తేదీ సాయంత్రం ఇంట్లో చెప్పకుండా వెళ్లి పోయారు. ఒక్కరోజు గడిచిన పిల్లలు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు సికేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు వెంటనే పోలీసులు మిస్సింగ్ కేసు రిజిస్టర్ చేసి చేశారు. సికె పల్లి ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుల్ లను ధర్మవరం రైల్వే స్టేషన్ నందు వేతకమని పంపడం జరిగింది దీంతో పోలీస్ కానిస్టేబుళ్లు ధర్మరం రైల్వే స్టేషన్ నందు సిసి కెమెరాలులో పరిశీలించారు. సీసీ కెమెరాలు లో విద్యార్థులు ట్రైన్ ఎక్కినట్టుగా గుర్తించగా వెంటనే ఇద్దరు కానిస్టేబుల్స్ తిరుపతికి పంపించడం జరిగింది. అయితే విద్యార్థులు పీలేరులో దిగారని సమాచారం రాగా పీలేరు ఎస్సై కి పీలేరు బ్లూ కోర్ట్స్ వారిని పంపించి వెతికించడం జరిగింది. రైల్వే స్టేషన్ లో బస్ స్టాండ్ పీలేరు నందు మొత్తం వెతికించినా ఎక్కడ పిల్లల కనిపించలేదు దీంతో కానిస్టేబుల్స్ అక్కడికి వెళ్లి రైల్వేస్టేషన్లో సిసికెమెరా చెక్ చేయగా మళ్లీ వారు వేరే ట్రైన్ ఎక్కి పోతున్నట్టుగా గుర్తించారు ఇక్కడ ఎక్కిన ట్రైన్ ని పాకాల స్టేషన్లో ఆగగా అక్కడ ఇద్దరు పిల్లలను రైల్వే పోలీస్ లు అక్కడ అపి ట్రైన్ ట్రైన్ నుండి కిందకు దించారు వెంటనే పాకాల పోలీస్ స్టేషన్ కు వారిని పంపించారు అంతలో సికె పల్లి పోలీసులు వెళ్లి వారిని స్వాధీనం చేసుకుని సికేపల్లి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు ఈ సమాచారము పిల్లల తల్లిదండ్రులకు చేరవేశారు దీంతో విద్యార్థుల తల్లిదండ్రు లు స్టేషన్కు వెళ్లి ఎస్ఐతో సంప్రదించారు ఎస్సై విద్యార్థులను తల్లి తండ్రు లకు అప్పగించారు దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న ఎంపీ ,ఎమ్మెల్యే

శింగనమల నియోజకవర్గం : నార్పల మండలం,నాయనపల్లి క్రాసింగ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పుట్లూరు మండలం, సూరేపల్లి గ్రామ వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. పుట్లూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని తిరుగు ప్రయాణంలో వస్తూ, నాయనపల్లి క్రాసింగ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద స్థలం వద్ద వాహనాలు ఆపి, ప్రమాదం జరిగిన సంఘటన గురించి తెలుసుకున్నారు.ప్రమాద స్థలంలోనే చాలా తీవ్ర గాయాలతో మరణించిన వ్యక్తి దేహాన్ని తరలించుటకు అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ కు ఫోన్ చేసి, 108 అంబులెన్స్ ను రప్పించారు. 108 అంబులెన్స్ సిబ్బంది మరణించిన వ్యక్తి దేహాన్ని అంబులెన్స్ లో తరలించారు. మరణించిన వ్యక్తి దేహాన్ని తరలింపుకు యం.పి. అంబికా లక్ష్మీ నారాయణ గారు, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు చూపిన చొరవ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## కరెంట్ షాక్ తో బేల్దారికి తీవ్ర గాయాలు

**- సంధా రాఘవ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం**



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల తీవ్ర గాయాల ఇబ్బందులు పడుతున్న ఓ బేల్దారి కుటుంబానికి ప్రముఖ చేనేత, తెలుగు దేశం పార్టీ ప్రముఖ నాయకులు, సందా రాఘవ ఆయన మిత్రబృందం ఆధ్వ ర్యంలో తమ వంతు రూ.10000 హార్దిక సహాయం అందించారు. ధర్మవరం పట్టణానికి చెందిన గౌరీ అనే వ్యక్తి బేల్దారి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునే వారు. మూడు రోజుల క్రితం తన వృత్తి ధర్మంలో భాగంగా బేల్దారి పనిచేస్తుండగా అకస్మాత్తుగా అక్కడే ఉన్న విద్యుత్ వైర్ తగిలి తీవ్ర గాయాలయ్యాయి. ఆ పేద కుటుంబానికి చెందిన గౌరీ తీవ్ర గాయాలతో ఇంటిపట్టునే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని చేనేత, తెలుగుదేశం పార్టీ ప్రముఖులు సందా రాఘవ, టిడిపి నాయకులు జింకా పురుషోత్తం, సాయి కృష్ణ, బేల్దారి మురళి, బిల్డర్ శరత్ కలసి తమవంతు సాయంగా రూ.10,000 ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ సందర్భంగా గౌరీ ఆయన కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## వాల్మీకి గుడి నిర్మాణానికి రూ.10వేలు విరాళం

**- సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర**



గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదిలి గ్రామంలో నిర్మిస్తున్న వాల్మీకి గుడి 10,000 రూపాయలు సొంత నిధులు ఇచ్చిన పాలసముద్రం సింగిల్ విండో చైర్మన్ బెల్లాల చెరువు చంద్ర అందచేశారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయాన్ని పరిశీలించి అయన ఆలయ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ రామాంజినేయులకు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేష్, రమణ, ఉమశంకర్, గోరంట్ల మండలం నాయకులు, బూదిలి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి మౌలిక వసతులు కల్పించండి

**-ఎంపీడీవో విజయలక్ష్మి**



**రాప్తాడు మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి మౌలిక వసతులు కల్పించాలని ఎంపీడీవో విజయలక్ష్మి ఉపాధ్యాయులకు , మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు.మంగళవారం మండల పరిధిలోని పంగల్ రోడ్డులో ఉన్న ఆదర్శ పాఠశాల , కస్తూర్బా గాంధీ పాఠశాల , ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ మల్లికార్జున్ తో పాటు ఎంపీడీవో విజయలక్ష్మి పరిశీలించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు ఆమె సూచించారు .విద్యార్థులకు శుద్ధ జలాన్ని అందించాలని సూచించారు అనంతరం త్రాగునీటిని పరీక్షలకు పంపించారు .ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మి , సచివాలయ సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

## రాష్ట్రస్థాయిలో మెరిసిన బత్తలపల్లి విద్యార్థులు

**విద్యార్థుల వసతులు మెరుగుపరుస్తామన్న హరీష్ బాబు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** ధర్మవరం బత్తలపల్లి మండలం జాన్సన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ ఉత్సవ్ 2025 లో భాగంగా రాష్ట్రస్థాయి ప్రతిభా ఫైనల్ పోటీలు అక్టోబర్ 12న హైదరాబాద్లో ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో బత్తలపల్లి మండలంలోని శ్రీ జ్యోతి హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభతో మెరిసారు. విద్యార్థి ఎం. ధరణి సేవ్ గర్ల్స్ మరియు చరణ్ సేవ్ బాయ్స్ అనే అంశాలపై ఆంగ్లంలో చేసిన ప్రేరణాత్మక ప్రసంగాలతో విజేతలుగా నిలిచి, రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు. ఈ విజేతలకు భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు స్వయంగా మెడల్ ప్రదానం చేసి అభినందించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మంగళవారం బత్తలపల్లి మండలంలోని శ్రీ జ్యోతి హైస్కూల్ను సందర్శించి, విజేతలైన విద్యార్థులు ఎం. ధరణి, చరణ్ వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. అలాగే హరీష్ బాబు బత్తలపల్లి మండలం కేంద్రంలోని ఎం.జె.పి పాఠశాలను కూడా సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి, పాఠశాలలో ఉన్న సౌకర్యాలపై, ఎదురవుతున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మధ్యలో కూర్చుని మధ్యాహ్నం భోజనం చేసి, వారిని ఆత్మీయంగా ఉత్సాహపరిచారు. ప్రతి విద్యార్థి మన భవిష్యత్తు. వారికి అందుబాటులో ఉన్న వసతులు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాం అని హరీష్ బాబు గారు హామీ ఇచ్చారు.

## సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు వివోఏల పాలాభిషేకం

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక వేమ మండల సమైక్య కార్యాలయం నందు అమరాపురం యానిమేటర్ల యూనియన్ ఆధ్వర్యంలో హేమ మండల సమైక్య అధ్యక్షురాలు కొర్రేవు సుజాతమ్మ, సెక్రెటరీ ఉమా మరియు వారి సన్నిహితులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి విచ్చేసినటువంటి అనిమేటర్లకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఈ కృష్ణమూర్తి, మాజీ జడ్పీటీసీ కే నరసింహమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వెలుగు అనిమేటర్ల మూడు సంవత్సరాల కాలం పరిమితి సర్కులేషన్ దీంతోపాటు ఫైవ్ జి సి ఫైవ్ మొబైలు అందజేస్తామని సంబంధిత మంత్రి కొండపల్లి సురేష్ తెల్పడంతో



యానిమేటర్లు ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచ్ శకునప్ప, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, తమ్మడేపల్లి తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నాగరాజు, క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, చిట్నడు కు మాలింగప్ప, ఏపీఎం ముత్యాలప్ప, సీసీలు నాగరాజు, భాస్కర, వీరేషు, గోపాలు, యనిమేటర్ యూనియన్ సంఘ అధ్యక్షురాలు పద్మ, ఉపాధ్యక్షుడు నాగరాజు, ట్రెజరీ గౌరమ్మ, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



**హిందూపురం మేజర్ న్యూస్:** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఒక రోగి చికిత్స కోసం ఆల్ ఇమ్దాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందించింది. మంగళ వారం పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో నివసిస్తున్న బిలాల్ అనే వ్యక్తి గత ఒక సంవత్సరం నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. వారి చికిత్స కోసం ట్రస్ట్ తరపున రూ.18,000 ఆర్థిక సహాయం అందజేశారు .ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.డి.ఎస్. అమన్ మాట్లాడుతూ ప్రతి మనిషిలో మానవత భావం మెలుకువ రావాలి. బాధలో ఉన్నవారికి సహాయం చేయడం మనందరి మానవ కర్తవ్యం అని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరి దాతల సహకారంతో ఈ సహాయం సాధ్యమైం దని, అందరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఉమర్ ఫరూక్, ఖ్లద్ ప్రెసిడెంట్ సాదిక్, క్యాషియర్ అర్భాత్ , సభ్యులు రిహాన్ , రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని గ్యాస్ ఆఫీస్ సమీపంలో మంగళవారం ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్ప డిన ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. అత్తారిల్లు అయినా ఒడిసి మండలం మలకవారిపల్లి నుండి రేవతి (30) సోమవారం తన పుట్టినిల్లు తనకల్లు కు వచ్చింది.గాలి చేష్టలు, మూర్ఛలతో బాధపడుతూ ఉండడంతో కుటుంబ సభ్యులు ఆమెను కర్ణాటకలోని మురగమల్ల దర్గా కు తీసుకెళ్లి నయం చేయించాలని భావించారు. అయితే, అనారోగ్య సమస్యల తో మానసిక ఆవేదనకు గురైన రేవతి, మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్ప డింది.గమనించిన బంధువులు వెంటనే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న తనకల్లు పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి తల్లి శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు తెలిపారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలం మహమ్మదాబాద్ సిమెంట్ దుకాణం వద్ద మంగళ వారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ తగ్గించినందువలన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రజలకు అవగాహన కల్పించారు. రోజువారీ ఉపయోగించే చాలా వస్తువులు పైన జీఎస్టి జీరో లేదా ఫైవ్ పర్సెంట్ ఇప్పుడు ప్రధానంగా టు పన్ను స్లాబ్ ల మాత్రమే నిత్యావసర సరుకులు ప్యాకేజీ ఫుడ్స్ మొదలు వాటిపైన జీఎస్టి తగ్గడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో మునెప్ప, ఈ ఓ ఆర్ డి రాజశేఖర్, సెక్రెటరీ జానకి, సచివాలయం సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐటిఐ కోర్సు కు దరఖాస్తుల వెల్లువ : ప్రిన్సిపల్ మురళీధర్

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలోని శ్రీకంఠపురం లో ఉన్న ప్రభుత్వ ఝాన్సీ లక్ష్మీబాయి పాఠశాల ఆవరణం లో ఉన్న ఐ టి ఐ కళాశాల కోర్సులకు దరఖాస్తులు సమర్పించుకోవచ్చని ప్రిన్సిపల్ మురళీధర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ఐటిఐ కళాశాలలో నాలుగో విడతలో మిగిలి ఉన్న సీట్లు.ఐదవ విడత అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ నెల 15 లోపు సమర్పించుకోవచ్చు అన్నారు. పదవ తరగతి ఆ పై చదివిన విద్యార్థులు కు వివిధ రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. కళాశాలకు నేరుగా లేక ఆన్లైన్ ద్వారా ఈనెల 15 లోపు దరఖాస్తుల సమర్పించుకోవాలన్నారు. దరఖాస్తులు సమర్పించుకున్న వారికి ఈనెల 17 న కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మాజీ మంత్రి పల్లె నివాళులు



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలంలోని తనకంటిపల్లికి చెందిన స్టోర్ డీలర్ గంగరాజు తల్లి గంగులమ్మ మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మంగళవారం ఆ గ్రామానికి విచ్చేసి మృతురాలు గంగులమ్మ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గంగులమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు స్థానిక మండల టీడీపీ కన్వీనర్, సింగిల్ విండో అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, శ్యాం బాబు, నంజప్ప , బిజెపి శరత్ కుమార్ రెడ్డి, రాజా రెడ్డి, రమణారెడ్డి నాగేంద్ర రెడ్డి , బోడెప్ప శ్రీనివాసులు , రామాంజనేయులు,భాస్కర్ ,కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బత్తినివారిపల్లి సమీపంలో మంగళవారం జూదం ఆడుతున్న సమాచారం అందడంతో ఎస్సై వలి భాష, పోలీస్ సిబ్బంది దాడి చేసి ఐదు మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.వారి వద్ద నుంచి రూ.6,005 లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని కోర్టుకు హాజరు పరుస్తామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కొల్లాపురమ్మా జాతర సందర్భంగా కేఎన్ పల్లిలో పోలీసుల బందోబస్తు.

ఎస్ఐరాజ్ కుల్లాయప్ప, ఏఎస్ఐ రమణ.



**గుడిబండ, రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కే ఎన్ పల్లి గ్రామం లో ప్రసిద్ధి చెందిన శ్రీ కొల్లాపురమ్మ జాతర సందర్భంగా మంగళవారం ఎస్ ఐ రాజ్ కుల్లాయప్ప ఆధ్వర్యంలో ఏ ఎస్ ఐ రమణ పోలీసు సిబ్బంది గ్రామం లో ఎటువంటి అవాంఛనియా ఘటనలు జరగకుండా గట్టి బందోబస్త్ ను నిర్వహించారు.

## డిసెంబర్ లోగా పెండింగ్ పనులు పూర్తి చేయండి

### పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం



**రాప్తాడు మేజర్ న్యూస్ :** వచ్చే డిసెంబర్ లోగా పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పంచాయతీ రాజ్ శాఖ అధికారుల్ని ఆదేశించారు. రాప్తాడు నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ ఈఈలు, డిఈలు, ఏఈలతో మంగళవారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, గ్రామ సచివాలయాల నిర్మాణాల గురించి చర్చించారు. వరల్డ్ బ్యాంక్, నాబార్డ్, ఎన్ఆర్ఈజీఎస్, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో ప్రస్తుతం పనులు జరుగుతుండగా.. వాటి పురోగతి గురించి ఆరా తీశారు. 22.80కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టగా.. ఇందులో దాదాపు 98శాతం వరకు పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భవ కింద 5విలేజ్ హెల్త్ క్లినిక్ లు నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. ఒక్కొక్క క్లినిక్ రూ. 42లక్షలతో నిర్మిస్తున్నట్టు వివరించారు. 15వ ఫైనాన్స్ కింద అనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు పరిధిలో 7, శ్రీసత్యసాయి జిల్లాలో 2క్లినిక్ లను రూ. 36లక్షలతో నిర్మిస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గంలోని వేపకుంట, కోనాపురం, నరసంపల్లి గ్రామాల్లో మూడు కొత్త సచివాలయాలు ఒక్కొక్కటి రూ. 32లక్షలతో నిర్మిస్తున్నట్టు తెలిపారు. వీటిని త్వరిత గతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. ఇక నాబార్డ్ నిధులతో అమిదాలకుంట రోడ్డు 2కోట్ల 35లక్షలతో 6కిలోమీటర్లు మేర చేపట్టినట్టు చెప్పారు. కామారుపల్లి రోడ్డు 1.9కిలోమీటర్లు రూ. 80లక్షలతో నిర్మిస్తున్నట్టు వివరించారు. ఈ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి.. ఎప్పటిలోగా పూర్తి చేస్తారని ఆరా తీశారు. వచ్చే డిసెంబర్ నాటికి ఎక్కడా పనులు పెండింగ్ లో ఉండకూడదని ఎమ్మెల్యే సునీత అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ నిర్మాణాలు పూర్తి అయితే గ్రామీణ ప్రాంతంలో విలేజ్ హెల్త్ క్లినిక్ లు పెద్ద ఎత్తున అందుబాటులోకి వస్తాయని ఆమె అన్నారు.

## సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్ కార్యక్రమం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో మధ్యతరగతి కుటుం బాలకు ఊరట కలిగించేలా మహా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్" కార్యక్రమం కింద పలు వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించడాన్ని పురస్కరించుకుని, కొక్కంటి క్రాస్లో మంగళవారం ఘన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్ర మాన్ని ఎంపీడీవో రామానాయక్ ఆధ్వ ర్యంలో నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రామా నాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తక్కువ జీఎస్టీ రేట్లు అమలు లోకి రావడం మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాలకు నిజమైన ఆశీర్వా దమని పేర్కొన్నారు. గతంలో ఎక్కువ జీఎస్టీ ఉండడం వల్ల సాధారణ ప్రజలు అనేక వస్తువులు కొనుగోలు చేయలేకపో యారని, ఇప్పుడు ప్రభుత్వం తగ్గించిన రేట్ల వల్ల నిత్యావసర వస్తువులు, దుస్తులు, రెండు చక్రాల వాహనాలు, టెలివి జన్లు, ఎయిర్ కండిషనర్ల వంటి వస్తువుల ధరలు అందుబాటులోకి వచ్చాయని తెలి పారు. ఫలితంగా వ్యాపారాలు చురుకుగా సాగుతున్నాయని, ప్రజల సంతృప్తి పెరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈవో పీఆర్డీ వెంకటేశ్వర్లు, హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, జనసేన సీనియర్ నాయకులు కొట్టి కుమార్, ఎంపీటీసీ అమర్, సర్పంచ్ భర్త ఉత్తన్న నాయక్, సొసైటీ డైరెక్టర్ లక్ష్మన్న, వేణుగోపాల్ నాయుడు, షామీర్ భాష, జనసేన ఫయాజ్ భాష, సాంబ రమేష్ నాయక్, రియాజ్, వెంకట రమణ, గంగులప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ప్రజలందరూ ఈ కొత్త జీఎస్టీ విధానాన్ని అభినం దిస్తూ, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తమ జీవన స్థాయిని మెరుగుపరిచిందని ఆనందం వ్యక్తం చేశారు.

## కుస్తీ( రెజ్లింగ్ )పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన రూపా రాజా పి సీ ఎంఆర్ విద్యార్థులు



**ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ :** 69వ స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయిలో అనంతపురం ఆర్ డి టి ఇండోర్ స్టేడియం లో జరిగిన ( రెజ్లింగ్) కుస్తీ పోటీలలో రూపా రాజా పి సి ఎం ఆర్ విద్యార్థులు తమ సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. త్వరలో ఎన్టీఆర్ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో వీరు పాల్గొంటారు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు అండర్ 14 విభాగంలో జి. యశ్వంత్ అండర్ 17 విభాగంలో మదన్, కార్తీక్ ,దిలీప్, జస్వంత్, లోహిత్ అండర్ 19 విభాగంలో అరుణ్, వశీకర్ జిల్లా స్థాయిలో జరిగిన కుస్తీ పోటీలలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ కుస్తీ కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు అది శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని పెంపొందించే ఒక కళ అని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి. వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# ఖాకీ, కాఠిన్యంపై పోలీసు ఉన్నతాధికారులు సీరియస్!!

## జిల్లా ఎస్పీ విచారణకు ఆదేశాలు!!

### లోతుగా దర్యాప్తు చేస్తున్న విచారణ అధికారులు!!

నేటి తెలుగు దినపత్రిక సూర్య ఎఫెక్ట్!!









**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** మైనర్లను మోకాళ్ళ దండన వేయడంపై మానవ హక్కుల సంఘాలవారు ఆరా!! పూర్తిస్థాయిలో నాలుగో పట్టణ సిఐ జగదీష్ పై విచారణ జరగనున్నట్టు సమాచారం!! అనంతపురం నగరంలో రెండు రోజుల క్రితం మైనర్ జంట చేసిన చిన్న తప్పిదం వల్ల నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో పోలీసులు వారికి మోకాళ్ల దండన వేశారు దీనిపై నేటి తెలుగు దినపత్రిక సూర్య పత్రికల్లో ప్రధానంగా వచ్చిన శీర్షికపై, జిల్లా పోలీసు, ఉన్నతాధికారులు సీరియస్ అయినట్టు సమాచారం, పూర్తిస్థాయిలో విచారణ చేస్తూ ఉన్నట్లు, సమాచారం. రెండు రోజుల క్రితం ఇదే పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ వారి ఇంటి కింద ఉన్న వారి గొడవపై ఇదే పోలీస్ స్టేషన్లో తీవ్రస్థాయిలో ఆరోపణలు ఉన్నాయి. సీఐ జగదీష్, పూర్తిస్థాయిలో విచారణ చేయకుండా జాప్యం చేయడం వల్ల ఆ గొడవ రాజకీయ,రంగు పులిమి, పార్టీ పెద్దల వరకు వెళ్లినట్టు సమాచారం. చిన్న గొడవ తారా స్థాయికి చేరి రాష్ట్రవ్యాప్తంగా నాలుగు పట్టణ పోలీసుల వ్యవహారంపై విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఇదే సమయంలో మైనర్ జంటను ఈ విధంగా మోకాళ్ల దండన వేయడం పై సీఐపై పూర్తిస్థాయిలో విచారణ చేయనున్నట్టు ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం. మూడు రోజుల క్రితం ప్రజా సమస్య పరిష్కార వేదిక లో శేఖర్ అనే వ్యక్తి తనకు ముగ్గురు ఉద్యోగులు లేని భూమి ఉన్నట్టుగా చూపి 25 లక్షల కాజేశారని తనకు అన్యాయం జరిగిందని పోలీసుల వద్దకు వెళ్లగా నాలుగో పట్టణ సీఐ పూర్తిస్థాయిలో విచారణ చేయలేదని కనీసం తనకు జరిగిన అన్యాయంపై విచారణ కూడా చేయకుండానే తాను సివిల్ మ్యాటర్లో దూరానని పంపించి వేయడంపై బాధితుడు శేఖర్, తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పలు రకాల సమస్యలపై స్టేషన్లోకి వస్తే, వారికి భరోసా ఇవ్వాల్సిన పోలీసులు, ఇలా చేతులు దులుపుకోవడం పై తీవ్ర విమర్శలు ఉన్నాయి. మైనర్ జంట వివాదంపై మానవ హక్కుల సంఘాలు ఏ నిర్ణయం తీసుకుంటారో జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సిందే!!

# పారిశుద్ధ్యంపై జేసీ పట్టు

**- పరక పట్టి ప్రజలకు అవగాహన**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పారిశుద్ధ్యం పై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పట్టు పట్టారు. ఆయనకు ఎక్కడ చిత్తు కాగితం కనపడిన చిరాకు పుడుతుంది. పట్టణంలోని విజయనగర్ కాలనీలో మంగళవారం జేసీ పర్యటించారు. పర్యటనలో భాగంగా కాలనీలో కనపడిన చెత్తను చూసి చిరాకు చెందారు. వెంటనే చీపురు పట్టి పరిసరాల్లో ఉన్న చెత్తను ఊర్చి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఆరు బయట వేయకూడదని మైకులు సైతం ఏర్పాటు చేసి ప్రతిరోజు వినిపిస్తున్న ప్రజల్లో ఏమాత్రం చైతన్యం రాలేదని అసహనం వ్యక్తం చేశారు. దయచేసి పట్టణ ప్రజలు స్పందించాలని కోరారు.

## సీఎం, డిప్యూటీ సీఎంల చిత్రపటాలకు పాలాభిషేకం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పంచాయతీల క్లస్టర్ విధానాన్ని రద్దుచేసి... గ్రేడ్లుగా మార్చడంపై మంగళవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో కలసి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్లో పంచాయతీల క్లస్టర్ విధానాన్ని రద్దుచేసి... నూతనంగా గ్రేడ్ల విధానంకు ఆమోదం పొందడం హర్షనీయమని తెలిపారు. ఈ గ్రేడింగ్ విధానంతో ఎన్నో ఏళ్లకు ఎదురుచూస్తున్న పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు, వేతన స్కేలు కూడా పెరుగుతుందని, పోస్టుల అప్గ్రేడేషన్, తదితర ఎన్నో ప్రయోజనాలు పంచాయతీ కార్యదర్శులు పొందుతారని తెలిపారు. గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శులు యూ. హిదయతుల్లా, ప్రవీణ్ కుమార్, శ్రీధర్ రావు, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

# తాగు,సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తాం : ఎమ్మెల్యే, ఎంపీ

**గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు**





**శింగనమల,మేజర్ న్యూస్** :శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలం కందిగోపుల పంచాయతీలోని కందిగోపుల గ్రామంలో జేసి నాగిరెడ్డి తాగునీటి పథకాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పునః ప్రారంభించడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వంలో నిలిచిపోయిన జేసి నాగిరెడ్డి తాగునీటి పథకానికి రూ.1.50 లక్షల వ్యయంతో ప్రారంభించారు. అనంతరం చింతకుంట గ్రామంలో డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ,5 లక్షల వ్యయంతో సీసీ రోడ్లను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన జేసి నాగిరెడ్డి తాగునీటి పథకాన్ని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పరిష్కారం చేశామని తెలిపారు. ఈ పథకం ద్వారా కందిగోపుల మరియు చుట్టుపక్కల గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

అలాగే ఇచ్చిన మాట కంటే 10 రోజులు ముందుగా సుబ్బరాయసాగర్ కు సాగునీటి విడుదల చేసి, రైతుల పంటలకు సాగునీటి సమస్య లేకుండా చేయడమైనది. అలాగే వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో తుప్పుపట్టిపోయిన మిడ్ పెన్నారు యంత్రాల మరమ్మతులు కు, కాలువల ఆధునీకరణకు ప్రతిపాదనలు పెట్టిన కొద్ది నెలలకే కూటమి ప్రభుత్వం రూ.5.25 కోట్లు మంజూరు చేసిందన్నారు..రైతులు,ప్రజల కు సాగునీరు, తాగునీరు పట్ల ప్రత్యేక చొరవతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ పెద్దలకు,ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ లకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చింతకుంట గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి మినీ గోకులం షెడ్ కు వారు భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,కూటమి పార్టీనాయకులు,రైతులు,ప్రజలు,టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**దీపావళి కానుకగా**

# పాల మిత్రలకు మిక్సీల పంపిణీ

**నార్పల మేజర్ న్యూస్** :మండల కేంద్ర పరిధిలోని బి. పప్పూరు గ్రామంలోని షిరిడి సాయినాధుని ఆలయ ప్రాంగణంలో మంగళవారం మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ఆధ్వర్యంలో పాల మిత్రలకు దీపావళి కానుకగా మిక్సీలనుపంపిణీ చేసారు. ప్రతి సంవత్సరం శ్రీజ ఆర్గనైజేషన్ పాలమిత్రల సంక్షేమం కోసం ప్రత్యేక బహుమతులను అందజేస్తుందని అందులో భాగంగానే ఈ ఏడాది ఉచితంగా మిక్సీలను పంపిణీ చేశామని బి. పప్పూరు గ్రామ ఏరియా ఆఫీసర్ మనోహర్ తెలిపారు. జై కా సంస్థ సపోర్టుతో శ్రీజ సంస్థ గ్రామ మరియు మండల స్థాయిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పాల మిత్రలకు శ్రీజ సిఐబి అధికారి నరేష్ పరిచయం చేసారు. పాలమిత్రలకు మిక్సీలతో పాటు సాప్ కిట్లు, క్యారీ బ్యాగులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆదినారాయణ, వెటర్నరీ అసిస్టెంట్ రాజు, పాలమిత్రలు తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## అనుమతులు లేకుండా టపాసులు విక్రయిస్తే చర్యలు తప్పవు..

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: –** దీపావళి పండుగ సందర్భంగా అనుమతులు పొందిన ప్రతి ఒక్కరూ టపాసులు నిల్వ ఉంచే ప్రాంతాలతో పాటు అమ్మకాలు చేపట్టే దగ్గర నియమ నిబంధనలు తప్పక పాటించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్,అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి టపాసులు విక్రయించే ప్రాంతాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై నియమ నిబంధనలను తెలియజేశారు. ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు, సూచనలు పాటిస్తూ దుకాణాలు ఏర్పాటు చేసుకొని టపాసులను విక్రయించాలని ఆదేశించారు. దీపావళి పండుగ నేపథ్యంలో టపాసులు విక్రయించే నిర్వాహకులు ఎక్కువగా క్రాకర్స్ నిల్వలు ఉంచిన, వాటిపై ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా.. లేదా.. అనే విషయమై పోలీసు అదికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడము జరుగుతుందన్నారు. దీపావళి టపాసు విక్రయదారులు జనసంచారం ఉన్న ప్రదేశాలలో, ప్రజల నివాస ప్రాంతాలలో విక్రయించరాదని, ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే ప్రభుత్వ నిబందల ప్రకారం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటిం చాలని,నీరు– ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను టపాసుల విక్రయ పనుల్లో ఉంచుకోరాదన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ 112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేసిన వారి వివరాలు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# మా అవినీతిపై పత్రికలకు సమాచారమందిస్తారా?

- నేను తలుచుకుంటే మీరు డ్యూటీలు చేయగలరా
- అంగన్వాడి వర్కర్లపై పీడీ దురుసు ప్రవర్తన
- మీడియాపై చిందులు తొక్కిన వైనం
- అలా విచారణ చేస్తే అవినీతి ఎలా బయటపడుతుందో
- విచారణ అధికారిపై ప్రశ్నల పరంపర

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్:** మా అవినీతి అక్రమాలపై పత్రికలకు సమాచారం అందిస్తూ మమ్మల్ని అబాసుపాలు చేస్తారా? నేను తలుచుకుంటే మీరు డ్యూటీలు చేయగలరా? అంటూ విచారణలో భాగంగా పుట్టపర్తి లోని అంగన్వాడి టీచర్లపై ఆ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ తీవ్రస్థాయిలో రెచ్చిపోయిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. సత్య సాయి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో అవినీతి అక్రమాలపై గత రెండు నెలలుగా పత్రికలలో కథనాలు ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీంతో సాక్షాత్తు జిల్లాకు చెందిన ఓ మంత్రి తో పాటు, స్థానిక పల్లె సింధూర రెడ్డి అక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఏకంగా రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ కి లికిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నీగ్గు తేల్చాలని విచారణ అధికారిగా కర్నూలు ఆర్ జె డి రోహిణీని నియమించారు. దీంతో ఆర్జెడి సోమవారం సత్యసాయి జిల్లా కేంద్రమైన శిశు సంక్షేమ శాఖ, పుట్టపర్తి ధర్మవరం ఐ సి డి ఎస్ కేంద్రాలలో విచారణ చేపట్టారు. మొదట జిల్లా కేంద్రంలోని శిశు సంక్షేమ శాఖలో సీనియర్ అసిస్టెంట్ నారాయణరెడ్డి పై విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.

**అంగన్వాడి టీచర్లపై రెచ్చిపోయిన పిడి....**

శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పత్రికల్లో పలు కథనాలు రావడంతో సీరియస్ గ తీసుకున్న జిల్లా యంత్రాంగం విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఆ శాఖ ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న ఓ సీనియర్ అసిస్టెంట్ అవినీతి అక్రమాలపై పత్రికల్లో తరచూ కథనాలు రావడంతో విచారణకు ఆదేశించారు. అయితే విచారణకు కర్నూలు ఆర్జెడి రావడంతో స్థానిక ప్రాజెక్టు డైరెక్టర్ కు వెయ్యేనుగుల బలం వచ్చినట్లయింది. అంతే ఆమెను ఆవేశం కోపం కట్టలు తెంచుకుంది. నేను ఇక్కడికి వచ్చి కొన్ని నెలలు అయింది. సీనియర్ అసిస్టెంట్ తో పాటు తనను కూడా అవినీతి ఊబిలో లాగుతారా? అంటూ విచారణలో భాగంగా ఏర్పాటు చేసిన అంగన్వాడి వర్కర్ల సమావేశంలో రెచ్చిపోయారు. సాటి మహిళలనీ కూడా చూడకుండా దురుసుగా ప్రవర్తించడంతో అంగన్వాడీ లంతా నివ్వరపోయే పరిస్థితి నెలకొంది. ఆమె తిట్ల పురాణాన్నీ రికార్డ్ చేస్తున్న ఓ అంగన్వాడి పై మరింత రెచ్చిపోయి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం.




**మీడియాపై చిందులు....**

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని సీనియర్ అసిస్టెంట్ తో జత కలిసిన ఆర్జెడి ఒక్కసారిగా అటు ఆ శాఖ సిబ్బంది ఇటు పాత్రికేయులపై చిందులు తొక్కడంతో అందరూ భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి అక్కడ ఏర్పడింది. ధర్మవరం వచ్చిన సందర్భంగా కొందరు పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు ఆర్ జె డి సమాధానం చెప్పలేక మీడియాపై చిందులు తొక్కారు. మీడియా ఏది పడితే అది రాస్తోంది. మీకు ఏమి చెప్పాల్సిన పని లేదు... ఏమైనా రాసుకోండి ఐ డోంట్ కేర్. అంటూ రుసరుసలాడారు.

**అలా విచారణ చేస్తే అవినీతి ఎలా బయటపడుతుంది....**

శ్రీ శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఆర్జెడి చేపట్టిన విచారణ పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఒక వ్యక్తిపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు ఒక్కొక్కరిని ప్రత్యేకంగా పిలిపించుకొని విచారించడం ద్వారా అసలు విషయం బయటపడే అవకాశం ఉంటుంది. అలా కాకుండా అందరినీ ఒకచోట ఏకం చేసి కొన్ని పేపర్లు ఇచ్చి పూరించమన్నారు. అందులో కూడా అంగన్వాడీ కార్యకర్త లేదా సూపర్వైజర్ లేదా సిడిపిఓలు తమ అభిప్రాయాలను తెలియపరుస్తూ అందులో తమ పేర్లు ఎక్కడ పని చేసేది తెలియపరచాలని సూచించారు. జిల్లానే శాసించే వ్యక్తిపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు ఆయన సమక్షంలోనే అవినీతి చేశారా లేదా అన్నది చెప్పాలని సూచించినట్లు తెలుస్తోంది. ఇలా అయితే ఎవరైనా ధైర్యంగా అవినీతిపై చెప్పగలరా అన్నది ఎవరికీ తెలియని కాదు. వీటిని బట్టి చూస్తే ఆ అవినీతి సీనియర్ అసిస్టెంట్లు వెనుకేసుకొని రావడానికి భారీ ఎత్తున తతంగం నేర్పినట్లు ఆ శాఖ వర్గాలే బహిరంగంగా పేర్కొనడం గమనార్హ%శీ%. కుళ్లిపోయిన కోడిగుడ్లు నాసిరకం బాలామృతం పంపిణీ చేస్తున్నారన్నది జగమెరిగిన సత్యం. అయితే చిన్నపాటి ఉద్యోగులు ధైర్యం చేసి రాజకీయ నాయకుల ఆశీస్సులతో కొనసాగుతున్న కాంట్రాక్టర్ కు వ్యతిరేకంగా ఎవరైనా అందరి సమక్షంలో ఫిర్యాదు చెప్పగలరా అన్నది ఆలోచించుకోవాలి.

## పంచాయతీ కార్యదర్శులకు రీ కాటగిరేషన్ ఆమోదించడంపై హర్షం

- ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, ఎమ్మెల్యే కందికుంట చిత్రపటాలకు పాలాభిషేకం

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన పంచాయతీరాజ్ చట్టంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు రీ కాటగిరే షన్ ఆమోదిం చడం పై పంచాయతీరాజ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని ఆర్ఎంపి బంగ్లా నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ రామ్మోహన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నో సంవత్సరాలుగా పంచాయతీ కార్యదర్శులు ఎదురు చూస్తున్న రీ క్యాట గిరేసన్ ఫైల్ ను నిన్నటిదినం ప్రభుత్వం వారు క్యాబినెట్లో ఆమోదించడం చాలా శుభ పరిణామం ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులుగా ఉన్న పేరుని పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ గా మార్చడం జరిగింది. రీ కేటగిరీష వల్ల ప్రస్తుతం ఆరు గ్రేడ్ గా ఉన్న పంచా యతీ కార్యదర్శులు నాలుగు గ్రేడ్స్ గా మారడం వలన పంచా యతీ కార్యదర్శులకు త్వరగా ప్రమోషన్ల రావడం జరుగుతుందని, దీనివల్ల చాలా సంవత్సరాలగా ప్రమోషన్ల కోసం వేచి చూస్తున్న పంచాయతీ కార్యదర్సులు అంద రికీ ఇది చాలా మంచి



పరిణామం ఈ సంస్క రణలో గ్రామపంచాయతీ అదనంగా సిబ్బంది కూడా నియమించడం, మినిస్టర్స్ స్టాప్ ప్రమోషన్ ఛానల్లో పంచాయతీ కార్యదర్శులకు కూడా అవకాశం ఇవ్వడం ఎంతో హర్షించదగ్గ విషయం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న గ్రేడ్ల కుదిరింపు అమలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ప్రిన్సిపల్ సెక్రెటరీకి, పంచాయతీరాజ్ కమిషనర్ కి, పవన్ కళ్యాణ్ కి ఓఎస్డీ వెంకటకృష్ణ కి ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శులు విజయ్, గోపీనాథ్, అలి, ధనుంజయ్, చంద్ర మోహన్, భాష, లోహిత, రాజశ్రీ, రెడ్డమ్మ, పద్మశ్రీ పాల్గొన్నారు.

## కర్నూలులో హైకోర్టుపై ప్రధాని స్పష్టమైన ప్రకటన చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 16న కర్నూలు పర్యటన సందర్భంగా .. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ( ఏఐఎల్ యూ) రాష్ట్ర నాయకులు సూర్యచంద్ర యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాయలసీమ న్యాయ హక్కు కర్నూలుకే చెందుతుందన్నారు. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదేళ్లు హైకోర్టు అంశంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం కూడా గత ఆరు నెలలుగా కేవలం ప్రకటనలకే పరిమితమైందని,కర్నూలుకే హైకోర్టు లేదా హైకోర్టు బెంచ్ ఇవ్వడం రాయలసీమ ప్రజల హక్కు అని సూర్యచంద్ర యాదవ్ తెలిపారు.



## పదవి విరమణ పొందిన ఇస్మాయిల్ కు సన్మానం



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని మండల పరిషత్ కార్యాలయం నందు అటెండర్ గా పని చేస్తున్న ఇస్మాయిల్ అను అతడు ఎన్నో సేవలు అందించి సెప్టెంబర్ 30న పదవి విరమణ పొందారు. ఐతే పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని అక్టోబర్ 15న అనగా రేపు (బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ) కంబదూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో పదవి విరమణ సన్మాన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ కార్యాలయ సిబ్బంది తెలిపారు. కావున ఈ సన్మాన సభకు మండలంలోని అధికారులు అనధికారులు, బంధుమిత్రులు, రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరు విచ్చేసి జయప్రదం చేయాలని ఆ కార్యాలయ సిబ్బంది కోరారు.

## జీఎస్టీ రేట్లకే మందులు విక్రయించాలి

**డ్రగ్ ఇన్స్పెక్టర్ మాధవి**

కుందుర్పి, మేజర్ న్యూస్ : జీఎస్టీ మేరకే మందులు విక్రయించాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ మాధవి పలుమందుల దుకాణ యాజమాన్యాలకు సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం కస్మికంగా తనిఖీ చేసిన ఆమె మారుతి మెడికల్ తో పాటు, పశువైద్య మందుల దుకాణాన్ని సందర్శించారు పలు మందుల రేట్లు అడిగి తెలుసుకున్నామే ప్రజలకు ఇబ్బందులు లేకుండా బిల్లుౝ కూడా అందించాలన్నారు. కాలం చెల్లిన మందుగాని, అధిక ధరలకు మందులు విక్రయించొద్దన్నారు.

## కుందుర్పిట్రైని ఎస్సైగా చిన్నరాయుడు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండల ట్రైనీ ఎస్సైగా చిన్నరాయుడు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సైగా సెలెక్ట్ అయిన చిన్నరాయుడు ట్రైనింగ్ లో భాగంగా కొంతకాలం కుందుర్పి మండల ట్రైనింగ్ ఎస్సైగా విధులు నిర్వహించ బోతున్నారు.

## మూడు మండలాలకు వైయస్సార్సీపి మండల పరిశీలకులుగా నియామకం



**శింగనమల మేజర్ న్యూస్ :** నియోజకవర్గం లోని పుట్లూరు మండల పరిశీలకులుగా నార్పల సత్యనారాయణ రెడ్డి, నార్పల మండల పరిశీలకులుగా భోగాతి ప్రతాప్ రెడ్డి, ఎల్లనూరు మండల పరిశీలకులుగా రాఘవ రెడ్డిని నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షులు మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఈ నియామకాలను చేపట్టారు. ఈ సందర్భంగా మూడు మండలాలకు నూతనంగా ఎంపికైన మండలాల పరిశీలకులు మరొకమారు వైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయడంలో ఎక్కడ రాజీ పడకుండా శక్తివంచనతో కృషి చేస్తామని, తమ మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధ్యక్షునికి, నియోజకవర్గ సమన్వయకర్తకి, తమకు ఈ స్థాయిని కల్పించడంలో కృషిచేసిన కార్యకర్తలకి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికైన పరిశీలకులకు అనంతరంవైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభినందనలను తెలిపారు.

## మాజీ మంత్రి జోగి రమేష్‌పై అసత్య ఆరోపణలు తగదు

**ఈడిగ గౌడ సంఘం జిల్లా నాయకులు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** మాజీ మంత్రి జోగి రమేష్ పై చేస్తున్న అసత్య ఆరోపణలు తగవని అనంతపురం జిల్లా ఈడిగ గౌడ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈడిగ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర గౌడ్, రాష్ట్ర నాయకులు ఆదినారాయణ గౌడ్, రేణుక యల్లమ్మ సొసైటీ అధ్యక్షులు నగేష్ గౌడ్, టిసిఎస్ ప్రెసిడెంట్ రఘురామయ్య గౌడ్, రామ్మోహన్ గౌడ్, శివానంద గౌడ్, చంద్ర గౌడ్, రమణ గౌడ్ తదితరులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతోందని, కల్తీ మద్యం అరికట్టమని తెలిపితే మాజీ మంత్రి జోగి రమేష్ ని ఇబ్బంది పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. జనార్ధన్ రావు ఉద్దేశపూర్వకంగానే మాజీ మంత్రి జోగి రమేష్ పేరు ప్రస్తావిస్తూ.. వీడియో రూపంగా చెబుతూ ఆయన్ను ఇబ్బంది పెట్టేందుకు ఇలా కుట్రపన్నారన్నారు. బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి జోగి రమేష్ నిజాయితీ, నిబద్ధతతో గతంలో పనిచేశారన్నారు. అందరిని ఆప్యాయంగా పలకరించే మాజీ మంత్రి జోగి రమేష్ పై ఈ ప్రభుత్వం కుట్రపూరితంగానే ఇబ్బంది పెట్టాలని ఉద్దేశంతో నకిలీ మద్యం కేసులో ఏం చేయాలో తెలియక జోగి రమేష్ ను ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం నిజాయితీగా ఉంటే నకిలీ మద్యం కేసును సిబిఐ అధికారులకు అప్పజెప్పాలని ఈ సందర్భంగా తెలియజేశారు.



## అంగన్వాడి సెంటర్లలో పోషణ మాసోత్సవాలు



కంబదూరు, మేజర్ న్యూస్ : మండలంలోని తొమ్మిదవ అంగన్వాడి సెంటర్ల పోషణ మాసొత్సవాలు నిర్వహించి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ పద్మావతి హాజరై పోషణ మాసోత్సవాలు గురించి మాట్లాడుతూ థీమ్ విషయం "ఓకల్ ఫర్ లోకల్" అనగా స్థానిక ఉత్పత్తులపై అవగాహన మన ఊరిలో ఉత్పత్తి అయ్యే వస్తువులకు, మరియు మన దేశంలో మన ప్రాంతంలో తయారయ్యే వస్తువులను కొనుగోలు చేసి వాటిని ప్రోత్సహించాలని పిలుపు ఇవ్వడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం. యాక్టివిటీ డి ఐ వై డు ఇట్ యువర్ సెల్ఫ్ అనగా బొమ్మలు మీరే తయారు చేసుకోవడం, ఇతరుల సహాయం లేకుండా పని చేసుకోవడం, అంటే మన అవసరాలకు అనుగుణంగా చేసుకోవడం బొమ్మలు కొనకుండా ఇంట్లోనే తయారు చేసుకోవడం, అలాగే అంగన్వాడి వర్కర్, అంగన్వాడీ కేంద్రంలో పేపర్,మట్టి, బట్టలు, కలప చెక్క, రబ్బరు వంటి వాటితో చిన్న చిన్న బొమ్మలు, అనగా మట్టి గుర్రం, ఎద్దు పిచ్చుక వంటి బొమ్మలు తయారుచేసి చూపించండి. పాత దుస్తులతో బ్యాగులు లేదా బొమ్మలు తయారు చేయడం, స్వయంగా తయారుచేసిన బొమ్మలతో పిల్లలు ఆటలాడితే విలువైన అనుభవం పొందుతారు, అలాగే పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుంది.

ఇంట్లోనే పూల కుండీలు తయారు చేసుకోవడం-ప్లాస్టిక్ బాటిల్ లేదా టిన్ డబ్బాలతో పూల కుండీలను తయారు చేసుకోవచ్చును. హస్తకళలు - గోడ అలంకరణలు, డెకరేషన్ పీసులు కూడా తయారు చేసుకోవచ్చును. అలాగే ప్రతి ఇంటి యందు చిన్న ఖాళీ స్థలం ఉన్న పెరటి తోట పెంచుకోవాలని ఇందులో పాలకూర, తోటకూర గోంగూర, కరివేపాకు మునగ, టమోటా కూరగాయలను పెంచుకోవాలని అవగాహన కల్పించారు. ఇలా చేసుకోవడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆరోగ్యం లభిస్తుందని కమ్యూనిటీకి తెలియజేశారు. యాక్టివిటీ - 2 స్థానిక వంటల పోటీలు నిర్వహించి మహిళలకు సంప్రదాయ వంటకాలు, పచ్చళ్ళు, రాగి, జొన్న, సజ్జ వంటకాలు, స్థానికంగా లభించే ధాన్యాలు కూరగాయలతో వంటల పోటీ నిర్వహించారు. పోటీకి వచ్చిన వంటలను న్యూట్రిషన్ విలువ ఆధారంగా అంచనా వేయండి, ఉత్తమ స్థానిక వంటలకు తగు బహుమతి కూడా ఇవ్వండి. ఈ విధంగా నిర్వహించడం వల్ల మహిళల ప్రతిభ వెలుగులోకి వస్తుంది, మరియు స్థానికంగా లభించే ధాన్యాలు కూరగాయలు వినియోగం ఎక్కువవుతుంది, స్థానిక ఆహార సంస్కృతికి ప్రాచుర్యం లభిస్తుంది. ఆరోగ్యకరమైన ఆహారం గురించి ప్రజలకు అవగాహన కలుగుతుంది. మరియు స్థానిక ఆహారం తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగి ఉంటుందని తెలియజేయాలి. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ పద్మజ, స్థానిక మహిళలు, అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్‌పై
# అవగాహన సదస్సు

### రాష్ట్ర ఉత్తమ సామాజిక వినియోగ సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి




**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** జిఎస్టి 2.0 సంస్కరణ ముఖ్య అంశాలు రెండు స్లాబులకు తగ్గింపు జిఎస్టి స్లాబ్‌ల సంఖ్యను 4 నుండి 2కి తగ్గించారు. అవి 5% మరియు 18%. పన్ను తగ్గింపు390 కి పైగా ఉత్పత్తులపై జిఎస్టి రేట్లు తగ్గించారు. వినియోగదారులకు ఉపశమనం వినియోగదారులకు ఉపశమనం కలిగించేందుకు జిఎస్టి 2.0 సంస్కరణ ఉద్దేశించింది. జిఎస్టి 2.0 సంస్కరణ వల్ల ప్రయోజనాలు ఆర్థిక వృద్ధి జిఎస్టి 2.0 సంస్కరణ వల్ల ఆర్థిక వృద్ధి పెరుగుతుందని అంచనా. ద్రవ్యోల్బణం తగ్గుదల జిఎస్టి రేట్లు తగ్గించడం వల్ల ద్రవ్యోల్బణం తగ్గుతుంది. వ్యాపారాలకు సులభతరం జిఎస్టి 2.0 సంస్కరణ వ్యాపారాలకు పన్ను చెల్లింపు ప్రక్రియను సులభతరం చేస్తుంది. జిఎస్టి 2.0 సంస్కరణ వల్ల లబ్ధి పొందే వర్గాలు సామాన్య ప్రజలు పన్ను తగ్గింపు వల్ల సామాన్య ప్రజలకు ఊరట కలుగుతుంది. వ్యాపారస్తులకు పన్ను చెల్లింపు ప్రక్రియ సులభతరం అవుతుంది. ఆర్థిక వ్యవస్థ ఆర్థిక వ్యవస్థకు ఊపునివ్వడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఈ విషయం పై భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ జీ కర్నూలు కు వస్తున్నందుకు స్వాగతం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘ గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, జర్నలిస్ట్ లింగ ప్రసాద్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చల్లా కిరణ్ చౌదరి, మహిళా వినియోగదారుల సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి, రోజ్లీ రాజేష్, కరణం మల్లికార్జున బాబు, ఓబుళ రాజు, నారాయణ, జోసెఫ్ కిశోర్ వెటర్నరీ మల్లి, ఆర్ టి సి మర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యక్తిత్వ వికాస ట్రైనర్‌గా లక్షింపల్లి హెడ్ మాస్టర్ పి ఆదిలక్ష్మి బాయి

### వ్యక్తిత్వం లోనే కాదువిద్యార్థులకువిలువలు నేర్పడం లో కూడా మేటి అంటున్న గ్రామస్థులు

### ట్రైన్ ద ట్రైనర్ వర్క్‌షాప్ లో 123 మంది లో అత్యుత్తమ ప్రతిభ చూపిన హెడ్ మాస్టర్



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** పెద్దవడుగూరు మండలం లక్ష్యంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పి ఆదిలక్ష్మి బాయి గారు ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ ఫౌండేషన్ వారు సికింద్రాబాద్ సోమాజిగూడ లోని కత్రియ స్టార్ హోటల్ నందు ఈనెల 11,12 తేదీలలో నిర్వహించిన రెండు రోజుల ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ లో (%ఱుఔ%) పాల్గొని ఉత్తమ వ్యక్తిత్వ వికాస మోటివేషనల్ స్పీకర్ గా ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ సంస్థ ద్వారా ఆన్లైన్లో మూర్తిమత్వ వికాసము మరియు మోటివేషన్ అంశాలపై నెలరోజుల పాటు శిక్షణ పొందిన 241 బ్యాచ్ కు చెందిన 120 మంది ట్రైనర్లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆదిలక్ష్మి బాయి గారు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ సంస్థ వ్యవస్థాపకులు శ్రీ గంప నాగేశ్వరరావు , ఐ సి ఐ ఇంటర్నేషనల్ బోర్డ్ మెంబర్ ఆదినారాయణ రెడ్డి , ఐసిఐ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి రాజేశ్వరి గార్ల చేతులమీదుగా ఉత్తమ మోటివేషనల్ ట్రైనర్ గా సర్టిఫికెట్ను అందుకోవడం జరిగింది. అంతేకాకుండా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనంతపురం జిల్లా శాఖలో గైడ్స్ విభాగంలో డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్ గా అదనపు సేవలు అందిస్తూ విద్యార్థినులకు క్రమశిక్షణ, సేవా భావం, ధైర్య సాహసాలు నేర్పుతూ వారి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్నారు. ఈ విభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు 2024 సంవత్సరంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డును అందుకున్నారు. విద్యార్థులకు మరింత మెరుగైన సేవలు అందించుటకు 2025 మే నెలలో మధ్యప్రదేశ్ లోని పచ్చిమరిలో నిర్వహించిన అసిస్టెంట్ లీడర్ ట్రైనింగ్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ఏఎల్టిగా సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ విధంగా ఆదిలక్ష్మి బాయి గారు జిల్లాలోని విద్యార్థుల కోసం బహుముఖ సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి బాయి గారిని తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

## బలవంతపు భూసేకరణను ఆపాలి

### ఏపీ రైతు సంఘం నాయకులు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మరికొమ్మదిన్నె, వెలి చెలమల పంచాయతీలలో అటవీ ప్రాంతాల్లో సర్వే లు ఆపాలని మంగళవారం జిల్లా ఏపీ రైతు సంఘం నాయకులు రమణయ్య, కేకే రాజా రెడ్డి, సిపిఎం మండల నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఆపై సీనియర్ అసిస్టెంట్ షేక్షా కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రైతులకు తెలియజేయకుండా ప్రజాభిప్రాయ సేకరణ జరపాల్సిందిపోయి సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు భూముల సర్వే చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా రైతులతో ప్రజాభిప్రాయ సేకరణ సేకరించి తెలిపారు. రైతుల తరపున ఏపీ రైతు సంఘం రైతుల పక్షాన పోరాటం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండ ల సిపిఎం నాయకులు రామ్మోహన్, గంగిరెడ్డి, సిఐటియు నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కుందుర్పి మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నిక చేసినట్లు ఆ సంఘం సీనియర్ నాయకులు తిమ్మప్ప, ఈరప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక ఆపిలేపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నూతన కార్యవర్గంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడిగా మంజునాథ్, ప్రధాన కార్యదర్శిగా మైలరప్పను ఎన్నిక చేశామన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు విశ్వేశ్వర ప్రసాద్, సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణ, రామప్ప, రామకృష్ణ నాగేశ్వరి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ వాల్మీకులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### ఆర్వీఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి



**కదిరి, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వాల్మీకులకు ఇచ్చిన హామీని అమలు పరచాలని రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి వాల్మీకి మంగళవారం ఆయన స్వగృహం నందు మీడియా సమావేశం లో డిమాండ్ చేశారు.బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి మాట్లాడుతూ ప్రధాని మోది కర్నూల్ జిల్లా సాక్షిగా వాల్మీకి బోయల సమస్య మాకు తెలుసు, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అయితే మోడీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక పోయారని, ఈ సందర్భంగా ప్రధాని మోదీ మళ్లీ కర్నూలు జిల్లా పర్యటన ఈ నెల16వ వస్తున్న సందర్భంగా వాల్మీకి బోయలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం తరపున ప్రధానమంత్రిని డిమాండ్ చేస్తున్నా మని తెలియజేశారు. అలాగే రాయలసీమలో ఉన్న కూటమి ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా తమ గెలుపు లో వాల్మీకి బోయల పాత్ర ఎంత ఉన్నది అనేది వాళ్లకు తెలుసు కాబట్టి మా వాల్మీకి బోయల తరపున వాల్మీకి బోయల ఎస్టి పునరుద్ధరణ సంబంధించిన సమస్యను ప్రధాని దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నట్లు తెలిపారు. సమావేశం లో ఆర్ వి ఎస్ ఎస్ నాయకులు యం. శ్రవణ్ మూర్తి, దొనికొండ ఆనంద్, మేకల శివప్రసాద్,అంజనదేవి, కుర్లపల్లి మోహన్ ముద్దుల చిన్న నరసింహులు ప్రమీల, శాంతమ్మ, సురేష్, అశోక్, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కుంటుమారమ్మకు ప్రత్యేక పూజలు



**రాయదుర్గం రూరల్ న్యూస్ :** మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన కుంటుమారమ్మా కు మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి గంగాభిషేకం తైలాభిషేకం కుంకుమార్చన పుష్పాభిషేకం నిర్వహించారు అనంతరం రకరకాల పూలమాలతో అలంకరించి పూజలు నిర్వహించారు అనంతరం మహా మంగళ హారతులు నిర్వహించే భక్తాదులకు తీర్థప్రసాదాలు వినియోగించారు ఈ సందర్భంగా అమ్మవారి దర్శనానికి రాయదుర్గం పట్టణము నుండి మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తదులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన ఆహారం అందించాలి : జిల్లా దళిత సంఘాలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం బి. పప్పురులోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను జిల్లా దళిత సంఘాల నాయకులు సందర్శించి .. పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల యోగక్షేమాలు, మౌలిక వసతులు, విద్యార్థులు కు భోజన వసతికి సంబంధించిన నాణ్యమైన ఆహార పదార్థాలు. తా జా కాయగూరలు, పాలు, గుడ్లు, మెనూకి సంబంధించిన ప్రొవిజన్స్ను పరిశీలించి, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కల్పిస్తూ, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచనలు చేశారు. పాఠశాలలో కేర్ టేకర్ లేకపోవడం,హెల్త్ సూపర్వైజర్ లేకపోవడం, ఐఐటి నీట్ ఫౌండేషన్ తో జరుగుతున్న బి.పప్పూరు స్కూలుకు నెల నెల మెయింటెనెన్స్ బిల్లులు ఇవ్వాలని డిసిఒను దళిత సంఘాల నాయకులు కోరారు. సమస్యలను సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు అక్కులప్ప, ఎల్లన్న, బాణాసి శీన, మీనుగ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలు ప్రకటన తర్వాతే కర్నూలులో ప్రధాని మోడీ పర్యటించాలి

**- అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల దుస్తులతో ఏఐఎస్ ఎఫ్ నిరసనలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి డిమాండ్**




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా , రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ , కడప ఉక్కు పరిశ్రమపై స్పష్టమైన వైఖరి ప్రకటించిన తర్వాత ప్రధాని మోడీ కర్నూలులో పర్యటించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ రాయలసీమ లోని కర్నూలు జిల్లా పర్యటన ను వ్యతిరేకిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నల్లచొక్కాలు ధరించి గో బ్యాక్ నరేంద్ర మోడీ అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర అన్యాయం జరిగిందని ఎన్నికలకు సమయంలో అప్పటి బిజెపి ప్రభుత్వంలో ఉన్న వెంకయ్య నాయుడు తిరుపతి వెంకన్న సాక్షిగా ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా ఐదు సంవత్సరాల కాదు పది సంవత్సరాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 10 సంవత్సరాలు కాదు 15 సంవత్సరాల ప్రత్యేక హెూదా ఇవ్వాలని తెలిపారని, కానీ నేటి వరకు ఆ అంశాన్ని అమలు పరచకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ కి తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.2019 ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా ఇవ్వాలని, విభజన హామీలు అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులతో రాజీనామా చేయించి ఢిల్లీలో ధర్మ పోరాట దీక్షలు ప్రత్యేక హెూదా విషయంలో చేశారన్నారు నేడు డబ్బులు ఇంజన్ సర్కార్ అంటూ కింద మన ప్రభుత్వమే పైన మన ప్రభుత్వమే అని చెప్తున్నా చంద్రబాబునాయుడు ఎందుకు ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా విషయంలో మాట్లాడడం లేదని మండిపడ్డారు.ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉంటున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ , బీహార్ కి సంబంధించిన రెండు రాష్ట్రాల వల్ల కేంద్రంలో అధికారంలో ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికైనా రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేక హెూదా విషయాన్ని గట్టిగా నరేంద్ర మోడీ దగ్గర అడిగి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహ, వెంకట్ నాయక్ ,వంశీ, మంజునాథ్ ,చందు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమా మహేష్ ,పవన్, నవీన్, రాజు, నాని, అఫన్ పవన్, అశోక్, కార్తీక్ ,ఉమేష్ రోహన్, రాజేష్ ఇస్వంత్ ,తదితరులు పాల్గొన్నారు.

## జనసమర్థ్ పోర్టల్ పై అవగాహన సదస్సు



**కదిరి, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం సత్యసాయి జిల్లా లీడ్ డిస్టిక్ మేనేజర్ రమణ కుమార్ సహకారంతో కదిరీ వెలుగు ఆఫీస్ నందు ఎంపీడీవో పోలప్ప అధ్యక్షతన జన సమర్థ పోర్టల్ పై ఫీల్డ్ లెవెల్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో పోలప్ప మాట్లాడుతూ జన సమర్థ్ పోర్టల్లో ప్రభు త్వ స్పాన్సర్ పథకం లు పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. సమర్థ పోర్టల్ యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్. ఈ పోర్టల్ నందు ఇప్పుడు ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధాన మంత్రి వీవర్స్ ముద్ర యోజన , పి .యం. ఈ .జి.పి , ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన , పీఎం స్వానిధి సంబంధించిన రుణాలు జన సమర్థ్ పోర్టల్ నందు సత్యసాయి జిల్లా వాళ్లు నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వీర మారుతి జనసమర్థ్ పోర్టల్ పై అవగాహన కల్పించారు.ట్రాన్స్కో ఏఈ చెన్న కృష్ణ , జేఈ లలిత్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన జన సమర్థ్ పోర్టల్ నందు సులభంగా నమోదు చేయవచ్చు. రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి విద్యుత్ బిల్లును తగ్గించుకోండి అని తెలిపారు. ఈ పథకం వల్ల గృహ వినియోగ దారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుంది అని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ రమేష్ రెడ్డి, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ నారాయణ, నీరజ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకం నూతన స్వయం ఉపాధి పథకాలు , సూక్ష్మ తరహా పరిశ్రమలు స్థాపించి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం, సంప్ర దాయ వృత్తి పని వారికి, గ్రామీణ, పట్టణాల్లో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కలిగించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. అలాగే చేనేత ముద్ర పథకం చేనేత కార్మికులకు బ్యాంకుల ద్వారా రుణ పరిమితి సౌకర్యం కల్పించుటకు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అలాగే ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం బిజినెస్ ఏర్పాటుకు, అభివృద్ధికి ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. ఈ లోన్ కావాలంటే సిబిల్ స్కోర్ బాగా ఉండాలి . గుర్తింపు కార్డు , బ్యాంకు పాస్ బుక్ , ఉద్యమ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ , బ్యాలెన్స్ షీట్ వివరాలు , యూనిట్ వివరాలతో జన సమర్థ్ పోర్టల్ నందు అప్లై చేసుకోవచ్చు. మెప్మా సి ఓ ఆంజ నేయులు, డీఈఓ శివప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి స్వనిధి ఇది మున్సిపాలిటీ లో ఉండే వీధి విక్రయ దారులందరూ అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి మండలం వెలుగు ఏపీఎం శారద, వెలుగు సీసీ లు , మండలంలోని గ్రామ సచివాలయం సెక్రట రీలు, అగ్రికల్చర్, పశుసంవర్ధక , మత్స్య శాఖ కార్యదర్శి, ప్రజలు పాల్గొన్నారు.





### బ్రాహ్మణపల్లి పొలం 93 సర్వేనెంబర్ భూమి విషయం

## నిగ్గు తేల్చేవారు లేరా?

**భూమి ఆసాములు ఎక్కడ, రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారు, ప్రభుత్వం దృష్టికి పోలేదా,**

**పేద ప్రజలతో కొట్టాల పేరుతో డబ్బులు గుంచుకుంటున్న సంఘం నాయకులు..**

**మండలం,జిల్లా నలమూలల నుండి కాక కర్ణాటక నుండి కూడా కొట్టాల వేసుకుంటున్న బ్రాహ్మణపల్లి సర్వే నంబర్లు 93లో..**

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం పరిధిలోని బ్రాహ్మణపల్లి పొలం సర్వేనెంబర్ 93 యందు పేద ప్రజలతో గత పది రోజుల నుండి పేద ప్రజలు ఆ సర్వే నెంబర్ భూమియందు దాదాపు వందల సంఖ్యలలో ప్రజాసంఘాల నాయకులు పేద ప్రజలు పేద ప్రజలు,ఆ భూమిని ఆక్రమించుకొని కొట్టాలు వేయడం జరుగుతున్నది, కొట్టాల ముసుగులో అమాయక ప్రజలకు ఆశ చూపి కొట్టం వేసుకున్న వారు ఒక్కొక్కరి నుండి 1500 నుండి 2000 పైగా పేద ప్రజలతో డబ్బులు వసూలు చేస్తున్నారని అక్కడ కొట్టాల వేసుకున్న వారు విలేకరులతో వాపోతున్నారు, అసలు ఆ భూమి 1979 సంవత్సరంలో వారి స్వాధీనంలో చేసుకుని గతం నుండి ఇప్పటిదాకా గవర్నమెంట్ రికార్డు పరంగా ఉన్నాయని తెలిసింది. ఈ విషయంపై ముఖ్యముగా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం, భూమి ఆసాములు ఉన్నారా లేరా అనే విషయం కూడా తెలియకుండా, పేద ప్రజలకు ఆశలు చూపి కూడేరు, అనంతపురం,కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గం లోని పలు మండలాల ప్రజలు కూడా 93 సర్వే నంబరు భూమియందు కొట్టాలు వేసుకోవడం జరుగుతున్నది. కొంతమందికి ఇది పట్టా భూమిని ఇది ఎవరికీ చెందుదని కొంతమందికి తెలిసియున్న, వారి మాటలను కూడా పిడిచేవిని పెట్టి. ప్రజా సంఘాల నాయకులు హామీల మీద హామీలు ప్రజలకు ఆశ చూపి, కొట్టం వేసుకున్న ప్రతి నిరుపేద పైన సంగమ నాయకులు భారీగా వసూలు చేస్తున్నారని అక్కడ కొట్టాలి వేసుకున్న ప్రజలు ఎక్కువమంది విలేకరులతో వాపోతున్నారు. కావున ఈ కొట్టాల విషయంపై. వెంటనే కూడేరు మండల రెవెన్యూ సిబ్బంది చొరవ తీసుకొని. 93 సర్వే నెంబరు భూమికి సంబంధించిన రైతులు ఎవరైతే ఉన్నారో వారిని విచారించి చట్టరీత్య ప్రైవేటు భూములలో దౌర్జన్యంగా కొట్టాలు వేయించిన ప్రజా సంఘాల నాయకులపై చర్య తీసుకుని, అలాగే పేద ప్రజలతో భారీగా లక్షలలో డబ్బులు వసూలు చేసిన వారి పైన చర్య తీసుకుని, ప్రజల నుండి వసూలు చేసిన డబ్బులు వారికి తిరిగి ఇచ్చే విధంగా రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు చొరవ చూపాలని ముఖ్యముగా పేద ప్రజలు భారీగా మోసపోతున్నట్లు అక్కడ ఉన్న ప్రజలే ఒకరికొకరు చెవులు కొట్టుకుంటున్నారు, కొట్టాల వేసుకున్న ప్రజలకు డబ్బులు వసూలు చేసినట్లు ఎవరికీ తెలియజేయదండని అక్కడ కొంతమంది నాయకులు కూడా వారికి హెచ్చరికలు జారీ చేసినట్లు కూడా వారు వాపోతున్నారు.. ఒకవేళ నిజంగా ఆ భూమి ప్రభుత్వ భూమి అయితే నిరుపేదలైన ప్రజలకు కూడేరు మండలం సంబంధించిన వారికే ఇల్లు కేటాయించాలని పలు రాజకీయ పార్టీ నాయకులు కూడేరు మండల ప్రజలు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.



## ఆలూరు రాజగోపాల్ రెడ్డిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

**-బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగరాజు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వైసిపి హయాంలో తాడిపత్రి ప్రాంతంలో భూములు కబ్జాలతో దౌర్జన్యాలు చేసి.. ప్రజలను భయభ్రాంతులను గురిచేసిన ఆలూరు రాజశేఖర్ రెడ్డి పై పీడీ యాక్ట్ నమోదు చేసి కడప సబ్ జైలుకు తరలించాలని బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆలూరు రాజశేఖర్ రెడ్డి గతంలోనే జీవిత ఖైదీగా జైలు జీవితం గడిపి .. క్షమబిచ్చతో బయటికి వచ్చాడు... మరలా ప్రజలను హింసిస్తూ.. బెదిరింపులు.. దౌర్జన్యాలకు పాల్పడ్డారని, భూములు సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. తక్షణమే జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ఆలూరు రాజశేఖర్ రెడ్డి పై పీడీ యాక్ట్ నమోదు చేసి.. జైలు నుండి బయటకు రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కుమ్మర నాగరాజు కోరారు.

# సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

**పాలనపై అవగాహన లేని**
**వారికి అధికారాలు కట్టబెట్టిన వైనం**
**చిత్తశుద్ధి లేని వ్యవహారంతో ఆసుపత్రిలో గందరగోళం**
**కనీస పర్యవేక్షణ లేకపోవడంతో ఆసుపత్రిలో అవస్థలు**
**మాట వినని కిందిస్థాయి ఉద్యోగులు**
**నేడు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం**
**తూతు మంత్రంగా నిర్వహించే**
**సమావేశాలు ఎందుకని ప్రశ్నలు**









**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నారు. సాధారణంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని నిబంధనలు ఉండగా అప్పుడెప్పుడో జనవరి చివరిన నిర్వహించిన సమావేశం మళ్లీ పది నెలల తర్వాత నామమాత్రంగా నిర్వహిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా గత కొన్ని రోజుల నుంచి ఆసుపత్రిలో జరుగుతున్న తతంగంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రిలోని వైద్యులు వైద్య సిబ్బంది కిందిస్థాయి ఉద్యోగులు కనీసం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్ఎమ్ఓ డిప్యూటీ కలెక్టర్ అంటే కనీసం మర్యాద కూడా ఇవ్వకుండా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఆసుపత్రిలో విధులకు మద్యం మత్తులో హాజరవుతున్నారు అని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. గతంలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీకి సంబంధించి తీసుకున్న నిర్ణయాలకు ఇప్పటివరకు మోక్షం లభించలేదు.

ఆసుపత్రి ప్రాంగణంలో ప్రధానంగా జనరిక్ మెడిసిన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని గతంలో నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు దాని ఊసే లేదు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు ఇప్పటివరకు దిక్కులేదు.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి నిధులు ఇప్పటివరకు కేవలం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలోనే కొనసాగుతున్నాయి.

అక్కడికి సిబ్బందిని నియమించిన ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే వాడుకుంటున్నారు.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యవసర వైద్య విభాగాన్ని ఏర్పాటు చేసిన కేవలం నామమాత్రపు విధులు జరుగుతున్నాయి. ప్రమాదంలో గాయపడిన వారికి ఈసీజీ తీయాలన్నా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి పంపించే దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది.
సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మూడేళ్లు గడుస్తున్న ఇప్పటివరకు కేవలం వంతుల ప్రకారం ఓపిని నిర్వహించే దౌర్భాగ్యంగా కొనసాగుతోంది.

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 12 పడకలను చేస్తామని కేవలం హామీ మాత్రమే నిలిచిపోయింది.
కనీస వసతులు లేకుండా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కొనసాగుతోందని పెద్ద ఎత్తున విమర్శలు వెళు ్లవెత్తుతున్నాయి.
ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పార్కింగ్కు స్థలం లేక ఆసుపత్రికి వచ్చే వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి అనేక సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న అధికార యంత్రాంగం కేవలం నామమాత్రపు వ్యవహారంతో సమావేశాన్ని నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు.

**తప్పుడు లెక్కలు తప్పుడు సమాచారంతో మోసం చేయడంలో దిట్టలు**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రస్తుతం 333 మంది మాత్రమే నర్సింగ్ సిబ్బంది ఉన్నారు. గతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జనవరిలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ను సైతం తప్పుదోవ పట్టించే విధంగా 445 మంది నర్సింగ్ సిబ్బంది ఉన్నారని తప్పుడు లెక్కలు చూపించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించి ఆదాయ వేయాలను ఎలాంటి పరిస్థితుల్లోనూ చూపించకుండా కేవలం తప్పుడు లెక్కలతో అధికారులను తప్పుదోవ పట్టించడంలో ఇక్కడ ఉన్న ఆర్ఎంఓ ఆరితేరి పోయారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సమస్యల సతమతంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కాలిన గాయాలు, అత్యవసర వైద్య సేవలకు సంబంధించి కర్నూలు ఆసుపత్రికి రెఫర్ చేసి ఇక్కడి వైద్యులు చేతులు దులుపుకుంటున్నారు. దానిపై కనీస పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. చిత్తశుద్ధి లేని కనీసం పర్యవేక్షించని అధికార యంత్రాంగం 5 మంది ఉండగా గత కొన్ని రోజుల నుంచి కనీసం పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం అందాక ప్రతిరోజు అనేకమంది మృత్యువాత పడుతున్నారు. గైనిక్ విభాగంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుంది. చిత్తశుద్ధి కలిగిన అధికారులు ఇప్పటికైనా తమ మొద్దు నిద్రను వీడి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పై చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరుతున్నారు.

# బిజెపి పాలనలో మహిళలకు రక్షణ కరువు

**-మనువాదానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త పోరాటం**
**- ఐద్వా రాష్ట్ర మహాసభలలో జాతీయ ప్రధానకార్యదర్శి మరియం ధావలే**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :బిజెపి పాలనలో మహిళలకు ఏ మాత్రం రక్షణ లేదని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే పేర్కొన్నారు. నగరంలో రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర 16వ మహాసభలో పాల్గొనేందుకు ఆమె అనంతపురం విచ్చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి సెహగల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో బాధితుల కంటే నిందితులకే ప్రభుత్వ సహకారం ఉంటోందని విమర్శించారు. ఉదాహరణకు హత్రాస్ కేసులోని నిందితులందరూ ఇప్పుడు బెయిల్పై విడుదల్కె ఉన్నారని తెలిపారు. మహిళలపై నమోదయిన కేసుల్లో కేవలం 27 శాతం కేసుల్లోనే నిందితులకు శిక్షలు పడుతుండటం శోచనీయమన్నారు. ప్రభుత్వ సహకారంతోనే ఈ కేసులు అత్యధికం నిర్వీర్యమవుతున్నాయని విమర్శించారు. ఇంకోవైపు కేంద్రంలోని బిజెపి అన్ని రంగాలను అంబాని, ఆదానీలకు కట్టబెడుతున్నాయన్నారు. అన్నింటిని ప్రయివేటీకరించడం మూలంగా రిజర్వేషన్లు అమలు జరగడం లేదని పేర్కొన్నారు .తద్వారా ఎక్కువగా నష్టపోతున్నది మహిళలేనన్నారు. దీని వలన నిరుద్యోగం సైతం పెరుగుతోందని విచారం వ్యక్తం చేశారు. తద్వారా ఆదాయాలు తగ్గి తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. దీన్ని అవకాశంగా తీసుకు ని మైక్రోఫైనాన్స్ సంస్థలు ప్రజల నుంచి 24 శాతం నుంచి 200 శాతం వరకు వడ్డీని వసూలు చేస్తున్నాయన్నారు. కట్టలేని వారిపై ఒత్తిడి పెంచడంతో ఆత్మహత్యలు చేసుకంటున్నారన్నారు. ఇందులో అత్యధికం మహిళే బాధితులుగా ఉన్నారని చెప్పారు. పని గంటలను పెంచేస్తూ తీసుకున్న నిర్ణయం కూడా మహిళలకు ప్రతికూలమన్నారు. వారి ఆరోగ్యాలపైనా ఎక్కువ ప్రభావం ఉంటోందన్నారు. 13 గంటల పని విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేయడానికి సిద్దపడటం అమానవీయమైన చర్య అని మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలోనున్న బిజెపి మనువాదాన్ని దేశంలో అమలు చేయాలని చూస్తోందన్నారు. దీని వలన నష్టపోయేది మహిళలే ఎక్కువన్నారు. మహిళలకు సమానహక్కులు కల్పించడానికి మనువాదం అంగీకరించదన్నారు. దీన్ని వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా పోరాటాన్ని ఐద్వా రూపొందిస్తుందని చెప్పారు. ఐద్వా జాతీయ అధ్యక్షులు శ్రీమతి టీచర్ మాట్లాడుతూ కేరళలోని ఎల్డిఎఫ్ ప్రభుత్వం హయంలో మహిళాభివృద్ధికి పెద్దపీఠ వేస్తున్నట్టు తెలిపారు. ప్రధానంగా విద్య, ఆరోగ్యంపై అక్కడి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందన్నారు. విద్యా వైద్యం సామాజిక హక్కుగా ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ మైక్రోఫైనాన్స్ మూలంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు, డ్వాక్రా గ్రూపు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు, బెల్ట్షాపులు ఊరూరుగా వెలిశాయి. ఈ అంశాలన్నింటి పైనా ఈ మహాసభల్లో చర్చించి పోరాటానికి కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఐద్వా జాతీయ కోశాధికారి పుణ్యవతి, రాష్ట్ర కోశాధికారి సావిత్రి పాల్గొన్నారు.




## సూపర్ జీ ఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

– నియోజకవర్గ పవన్ చిరు అభిమానుల సంఘం అధ్యక్షులు, జన సైనికులు వెంకటేష్ గుప్తా.



మడకశిర, మేజర్ న్యూస్: భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు పట్టణంలో మయూరి గ్రీన్స్ హిల్స్ వద్ద గురువారం తొలిసారిగా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ బహిరంగ సభ ను కూటమి నాయకులు నిర్వహిస్తున్నారని నియోజకవర్గ చిరు పవన్ అభిమానుల సంఘం అధ్యక్షులు, జన సైనికులు వెంకటేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసేన సైనికులు, జనసేన వీర మహిళలు,నియోజకవర్గ చిరు పవన్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన నాయకులకు సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో రైతు సూర నాగశేఖర్ మృతి

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం నాయనపల్లి క్రాసింగ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పుట్లూరు మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన రైతు సూర నాగశేఖర్(52)అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలోకి వెళితే పుట్లూరు మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన గొల్ల సూర నాగశేఖర్ తన పని నిమిత్తం అనంతపురంనకు వెళ్ళి తన స్వగ్రామానికి సూరేపల్లికి తిరిగి వెలుతుండగా నాయనపల్లి క్రాస్ పెరవలి సమీపంలో సూర నాగశేఖర్ ప్రయాణిస్తున్న బైక్ ని ఎపి39డివి 2723 నెంబర్ గల ఇసియూజు తొట్టి బొలెరో వాహనం వెనుక నుంచి అతి వేగంగా ఢీకొనడంతో బైక్ లో ప్రయాణిస్తున్న నాగశేఖర్ అక్కడికక్కడే మృతి చెందారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య,ఎస్సై విజయ్ కుమార్ తెలియజేశారు. మానవత్వం చాటుకున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,ఎమ్మెల్యే శ్రావణి శ్రీశింగనమల మండలం నాయనపల్లి క్రాసింగ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పుట్లూరు మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన సూర నాగశేఖర్
అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. పుట్లూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని తిరుగు ప్రయాణంలో వస్తూ, నాయనపల్లి క్రాసింగ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద స్థలం వద్ద వాహనాలు ఆపి, ప్రమాదం జరిగిన సంఘటన గురించి తెలుసుకున్నారు. ప్రమాద స్థలంలోనే తీవ్ర గాయాలతో మరణించిన నాగశేఖర్ మృత దేహాన్ని తరలించుటకు అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ కు ఫోన్ చేసి108 అంబులెన్స్ ను రప్పించారు. 108 అంబులెన్స్ సిబ్బంది నాగశేఖర్ మృతదేహాన్ని అంబులెన్స్ లో తరలించారు. మరణించిన వ్యక్తి దేహాన్ని తరలింపుకు ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ,ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చూపిన చొరవ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.